ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 02, మార్చి 2025 16 పేజీలు



# కొత్తగూడెం ఏరియాలో 108 శాతం బొగ్గు ఉత్పత్తి

- వివరాలు వెల్లడించిన ఏరియా జీఎం శాలెంరాజు

6వ పేజీలో...

# పవిత్ర రంజాన్ నెల.. ఆరంభం

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త :** మానవతకు పరిపూర్ణ అర్థాన్ని బోధిస్తూ ,మనిషి ప్రేమమూర్తిగా మనుగడ సాగించాలన్న జీవిత సత్యాన్ని చాటిచెప్పే రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది.ఇస్లాం కాలమాన ప్రకారం రంజాన్ నెలవంక దర్శించిన తర్వాత రోజు నుంచి ఈ పవిత్ర మాసం ప్రారంభమౌతుంది.ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు.ఎక్కువ సమయం దైవారాధనలో ఉంటారు.



ఎంతో పవిత్రత కల్గిన రంజాన్ మాసం ఆదివారం నుంచి ప్రారంభం కానున్నది.మానవాళికి ముక్తి మార్గాన్ని చూపించేందుకు దైవం పంపిన పరమ పవిత్రమైన "ఖురాన్" గ్రంథం అవతరించిన మాసమిది. అందుకే ఈ మాసానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. ఆత్మ ప్రక్షాళన త్రికరణ శుద్ధి తో ఉపవాసం ఉండడమే ఏకైక మార్గమ ని బోధించిన దేవుని ఆదేశానుసారం శనివా రం సాయంత్రం నెల పొడుపును చూసిన తరువా త ఆదివారం సూర్యోదయ సమయంలో జరుపుకునే "సవారీ" తో ఉపవాసాలు ప్రారంభమవుతాయి. ఈ ఉపవాస వ్రతాన్నే "రోజా" అంటారు. నియ మానుగుణంగా సాగే నమాజులు పవిత్ర రంజాన్ మాసంలో దైవసాన్నిద్యానికి సోపానాలు.

16వ పేజీలో...






# పదో తరగతి పరీక్షలకు.. ఏర్పాట్లు చేయాలి



- జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 1 - ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

16వ పేజీలో...

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస్‌రెడ్డి
- టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి
- మండలాల్లో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలి
- అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్ష



13వ పేజీలో...

# సుక్మా జిల్లాలో ఎదురు కాల్పులు

-ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో శనివారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో ఒక మహిళ మావోయిస్టు ఉన్నారు. కిష్టారం అడవి ప్రాంతంలో



2వ పేజీలో...

# ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ప్రతిభ





ఖమ్మం, మార్చి 1, (ప్రభాతవార్త): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు 61 మంది జోనల్ లెవెల్ గోల్డ్ మెడల్స్ 40 సాధించారని, జోనల్ లెవెల్ బ్రాంజ్ మెడల్స్ 8 మంది విద్యార్థులు, స్కూల్ లెవెల్ గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్ 8 మంది విద్యార్థులు సొంతం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను శనివారం అందజేశారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు ఒలంపియాడ్ , క్రీడా, సాంస్కృతిక , ప్రతిభాపాటవ పోటీలలో తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. ఏదేని విద్యుత్తు సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం యొక్క



లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహదేవ పూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తెలియజేసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలి

**- లబ్దిదారులను ప్రోత్సహించాలి**

**-గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగాను :

అధికారులు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కొరకు ఎంపిక చేసిన గ్రామంలో పర్యటించాలని తెలంగాణ గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణాలపై హైదరాబాద్ నుండి తెలంగాణ గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అదనపు కలెక్టర్లతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం గా చేపట్టేందుకు లబ్దిదారులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణాల లబ్దిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వివరిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మోడల్‌హౌస్‌ల నిర్మాణం చేపడతామన్నారు. ఇంటి నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు లబ్దిదారులతో మాట్లాడుతున్నామని, గ్రౌండింగ్ చేపట్టామన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్దిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పి.డి. మాతృనాయక్, డి.ఈ.లు భజరంగ్‌లాల్, సాయిరాంరెడ్డి, ఎంపీడీఓ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## సుక్మా జిల్లాలో ఎదురు కాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టులు సమావేశం అయ్యారని, నిఘా వర్గాల సమాచారం మేరకు డీఆర్జీ, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన భద్రతా బలగాలకు ఇద్దరు మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో మావోయిస్టులకు సంబంధించిన ఆయుధ సామాగ్రి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన పద్మ బాంబుల తయారీలో నిపుణులు అని తెలిసింది. మృతిచెందిన మహిళా మావోయిస్టు లింగయ్యగా పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు.

## డ్యాన్స్ మాస్టర్ మోసం చేశాడని యువతి ఆత్మహత్య

**సెల్ఫీ వీడియో తీసుకొని ఉరేసుకున్న యువతి**

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

ప్రేమించి పెండ్లి చేసుకుంటానని ఐదు సంవత్సరాలుగా కలిసుంటూ చివరికి మోసం చేశాడని తన చావుకు డ్యాన్స్ మాస్టరే కారణమని సెల్ఫీ వీడియో తీసుకుని ఓ యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖమ్మం రూరల్ మండలం,పొన్నెకల్లు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఖమ్మం నగరానికి చెందిన యువతి ఖమ్మంలోని ఓ హోటల్‌లో ప్రయివేట్ ఉద్యోగం చేస్తుంది. ఖమ్మంలోని రమణగుట్ట ప్రాంతానికి చెందిన యువకుడు హైదరాబాద్‌లో ఢీ షోలో డ్యాన్సర్‌గా పనిచేస్తుంటాడు. కొంతకాలంగా ఖమ్మం రూరల్ మండలం,పొన్నేకల్లు గ్రామంలోని తన అమ్మమ్మగారి ఇంట్లో ఉంటున్నాడు. యువతికి డ్యాన్స్ మాస్టర్‌తో గత 5 సంవత్సరాల క్రితం ఖమ్మంలో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. వీరు ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అయితే కొన్ని నెలలుగా డ్యాన్స్ మాస్టర్ సదరు యువతిని పట్టించుకోవడం లేదు. శనివారం ఉదయం ఆమెతో మాట్లాడాలని పొన్నేకల్లు రావాలని ఫోన్ చేసి పిలిచాడు. వెంటనే యువతి పొన్నేకల్లులోని యువకుడి ఇంటికి చేరుకుంది. వారి మధ్య పెండ్లి వ్యవహారం రావడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది .దీంతో తనను కాదని వేరే యువతిని పెండ్లి చేసుకుంటున్నాడని,తనను ప్రేమించి పెండ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని,తను చనిపోతున్నానని తన చావుకు ఆ యువకుడే యువతి సెల్ఫీ వీడియో తీసి అబి ఇంట్లోనే ఫ్యానుకు ఉరివేసుకుంది.ఇది గమనించిన యువకుడి కుటుంబ సభ్యులు తలుపులు పగులగొట్టి యువతిని ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఇన్స్పెక్టర్ ముష్క రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సత్యంలో స్కూల్ డే ఉత్సవాలు

**సత్యం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మెన్ , చెరుకు వేణు ప్రసాద్**

హన్మకొండ ప్రభాతవార్త ప్రతినిధి

వరంగల్ శివనగర్ లో గల సత్యం ప్రి స్కూల్ లో స్కూల్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దీనికి సత్యం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మెన్ చెరుకు వేణు ప్రసాద్ కరస్పాండెంట్ చెరుకు సరిత, డైరెక్టర్లు చెరుకు లేఖన ప్రసాద్, లాస్య ప్రసాద్, స్కూల్ స్టాఫ్ ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజుల్లో ఒక స్కూల్ నడపడం అనేది కష్టమైన పని. అలాంటిది గత 13 సంవత్సరాలుగా సక్సెస్ ఫుల్ గా నడపటానికి మా పేరెంట్స్ కారణం అని వేణు ప్రసాద్ అన్నారు. ఈ విధమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మంచి సృజనాత్మకత పెంపొందుతుంది అని అన్నారు. స్టేజ్ పెర్ఫార్మెన్స్ తో ముఖ్యంగా భయం ఉండదు. ఎక్కడైనా ,ఎవరితోనైనా మాట్లాడవచ్చు. సత్యం స్కూల్ అభివృద్ధికి పేరెంట్స్ సహకారం అందించి మాకు ధైర్యాన్ని ఇచ్చారు అని అన్నారు. ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి పై చదువుల్లో ఫస్ట్ ర్యాంక్ లు సాధిస్తున్నారు. సత్యం స్కూల్ లో బేసిక్ బాగా చెప్పడం జరుగుతుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో స్కూల్ ఆఫ్ గ్రేడ్ చేసే ఆలోచన ఉంది అని అన్నారు. లేఖన ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చాల కష్ట పడి మేము చెప్పే ప్రతి ఆక్టివిటీ చాల శ్రద్ధగా నేర్చుకున్నారు అని ఆమె అన్నారు.

## గరిడేపల్లి పాఠశాలలో వాటర్ ప్యూరీ ఫైయర్ ప్రారంభం



కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్, వారాంతపు,మాసాంతపు పరీక్షల నిర్వహణ కోసం నెలవారీ నివేదికలను సమర్పించుట కొరకు అవసరమైన ప్రింటర్‌ను కొనుగోలు చేశారు.శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వాటర్ ప్యూరీఫైయర్‌ను మండల విద్యాశాఖాధికారి జి.వెంకట్, ప్రింటర్‌ను మండల నోడల్ అధికారి డి.నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు.అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదును ఎక్కువగా పెంచాలని కోరారు.గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఉపాధ్యాయులు,విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటమళ్ళ పవన్, ఉపాధ్యాయులు జే.దేవాసింగ్, బి.శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హచిమి, అంగన్వాడీ, హెల్త్ సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు ధరావత్ రాంజీనాయక్, బోడా రాంజీ, ధరావత్ వీరన్న, లేతకుల మహబూబ్ రెడ్డి, గుగులోత్ గోపి, బోడా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలి...

### సీఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై బి.సాయికుమార్



కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:

విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకొని విద్యా రంగంలో రాణించి ముందుకు సాగాలని సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, స్దానిక ఎస్సై బి.సాయికుమార్ కోరారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మంచి అలవాట్లు,సైబర్ నేరాలపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు. విద్యార్థులు సత్ ప్రవర్తనతో మెలిగి బావి జీవితాన్ని బంగారుమైయం చేసుకోవాలని కోరారు.విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి వాటిని నియంత్రించాలని కోరారు.సైబర్ నేరాల బారిన పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి.జ్యోతి, ఉపాధ్యాయుడు నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం జాతరకు అనుమతి తీసుకోవాలి...

కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఈ నెల 8,9,10,11వ,తేదీలలో నిర్వహించే పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవ జాతరకు పోలీసు ఉన్నతాధికారుల నుండి నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, స్దానిక ఎస్సై బి.సాయికుమార్ కోరారు.శనివారం పండితాపురం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు,జాతర నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.జాతరను ప్రశాంతంగా కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు.అందుకుగాను సమిష్టిగా శాంతి కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పోలీసు నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తీర్థాల ఆదాయం రూ.41 లక్షలు...



ఖమ్మం రూరల్ ప్రభాత వార్త

:మండలంలోని తీర్థాల సంఘమేశ్వరాలయం జాతరకు సంబంధించి మూడు రోజులకు హుండీ ఆదాయం రూ.41 లక్షల 36 వేలు ఆదాయం వచ్చింది.తీర్థాల ఆలయం హుండీ లెక్కింపు శనివారం ఆలయ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఏడాది జాతరకు సంబంధించి రూ.41.36 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.గత ఏడాది రూ.38 లక్షల 67 వేల ఆదాయం వచ్చింది.గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.2 లక్షల 68 వేల ఆదాయం పెరిగినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ విద్యార్థులకు రికార్డ్ స్థాయిలో ప్లేస్మెంట్స్..




.ప్రభాత వార్త : ఖమ్మం రూరల్

మండలంలోని పొన్నేకల్లు వద్ద గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రీమియర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్ మెంట్ లో 135 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడారు.విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందడానికి మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించి ప్లేస్మెంట్ కు సన్నద్ధం చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ప్లేస్మెంట్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిగీతిక,ప్రీమియర్ ఎనర్జిస్ హెచ్ ఆర్ రవీందర్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మురళీకృష్ణ,డాక్టర్ వి.సుదర్శన్,డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్, మేరమయాడి, విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి..



కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:

ఇబ్రహీం పట్నం లోయపల్లిలో శూర్‌వీర్ సేవాలాల్ మహారాజ్, మేరమాయాడి విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని, వారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్ డిమాండ్ చేశారు.శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... సేవాలాల్ మహారాజ్ విగ్రహాలు ఉన్నచోటనే యధావిధిగా ప్రతిష్టించాలని, లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.గిరిజనులపై జరిగే అరాచకాలకు నైతిక బాధ్యత ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు.గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు.లోయపల్లి ఇబ్రహీంపట్నంలో అరాచకాలను వెంటనే ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ సింగరేణి మండల అధ్యక్షుడు ఆంగోత్ రవినాయక్ (ఠాగూర్ నాయక్), బానోత్ శంకర్‌నాయక్, బానోత్ దేవ్‌సింగ్‌నాయక్, భూక్యా రంజిత్ నాయక్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నరసింహారావుకు కూనంనేని నివాళి

పాల్వంచ టౌన్, మార్చి 1 - ప్రభాతవార్త:



పాత పాల్వంచ జ్యోతి నగర్‌లో కామ్రేడ్ ఆళ్ల నరసింహారావు మృత దేహాన్ని సిపిఐ రాష్టకార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం నివాళులర్పించారు. ఆయన మృతదేహంపై ఎర్ర జెండాకప్పి పూలమాలలువేసి ఘన నివాళి అర్పించారు. నరసింహారావు భార్య శశికళ, కొడుకు కుటుంబ సభ్యులను పరమర్శించి ఓదార్చారు అయన మరణం పట్ల శాంతి కలగాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగం చేస్తూ రిటైర్డ్ అయ్యేంతవరకు కూడా ప్రజలకు అనేక సేవలు చేశారని కూనంనేని గుర్తు చేశారు. ఆళ్ల నరసింహారావు మృతి చెందడం పట్ల పార్టీకి తీరని లోటని అన్నారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించినవారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం. సిపిఐ పట్టణం మండల కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచంద్రావు, బండి నాగేశ్వరావు, ఉప్పు శెట్టి రాహుల్, కొమ్మవరపు ఆదాము, ఇట్టి వెంకట్రావు. శనగరపు శ్రీనివాస్ నరహరి నాగేశ్వరరావు మద్దినేని నాగమణి మద్దినేని నవీన్ టీడీపీ రాష్ట్ర నాయకులు నల్ల మల్ల వేణు. చేకూరి బాబూరావు ముత్యాల రమణమూర్తి సతీష్ కుమార్. బెల్లం పద్మ సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ తదితరులు సంతాప తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

పాల్వంచ టౌన్, మార్చి 1 - ప్రభాతవార్త:



స్థానిక శ్రీనివాస కాలనీకి చెందిన నిమ్మల ప్రసాద్ (32) అనే వ్యక్తి శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కుంటినాగులుగూడెం వద్దగల వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను మృతుడు నిర్వహిస్తున్నాడు. శనివారం వాటర్ సర్వీసింగ్ సెంటర్లన్నీ బందు చేయడంతో ఇంటివద్ద ఖాళీగా ఉన్నాడు.. అదే కాలనీకి చెందిన పర్మి వెంకన్న అనే రైతుకు చెందిన వరి పొలం కుంటి నాగులగూడెం ముర్రేడు వాగు వద్ద ఉంది.. వరి పొలంలో గల కరెంటు మోటారు చెడిపోవడంతో దాన్ని బాగు చేయించేందుకు నిమ్మల ప్రసాదు తీసుకొని పోయాడు.. కరెంటు మోటర్‌ను బాగు చేస్తున్న క్రమంలో కరెంటు షాక్ గురై మృతి చెందాడు.

## టాక్రియాకు నివాళులర్పించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుగులోత్ సక్కుభాయి భర్త టాక్రియాఅనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.ఈ విషయం పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ఖ్షీఃఖటాక్రియా పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాన్నికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, సీనియర్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, దుండిగల శబరినాథ్, జన్నారపు లింగయ్య, మొగిలి శ్రీను, బత్తుల వీరబాబు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ అష్టలక్ష్మి యాగం భూమి పూజ

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణ శివారు గ్రామమైన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం శ్రీ సీతారాముల వారు నడయాడిన ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు నిర్వహించే శ్రీఅష్టలక్ష్మి యాగం నిర్వహించే ఆశ్రమ స్థలంలో ఆదివారం ఉదయం 9:15 నిమిషాలకు శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు, శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఆ స్థలాన్ని సందర్శించారు. శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే ఆశ్రమ స్థలములో 108 మంది జంటలతో నాగలి తో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు, శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, నక్కా భాస్కరరావు, గుండాల ఎంపీటీసీ గొంగిడి వెంకటరామిరెడ్డి, పుట్టి రమేష్,ఎడ్ల లక్ష్మణరావు, ఎడ్ల బాలాజీ,ప్రతాప్ పాల్గొన్నారు.



## కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చేవిధంగా కేంద్ర బడ్జెట్

**సారపాక, ప్రభాతవార్త :**

కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చేవిధంగా పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 8వ బడ్జెట్ ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మండిపడ్డారు. శనివారం కేంద్ర బడ్జెట్‌పై బూర్గంపాడు మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సు సారపాక సిఐటియు కార్యాలయంలో కందుకూరి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం వల్ల దేశ ప్రజలకి సామాన్య ప్రజలకి ఒరిగింది ఏమీ లేదని, మోడీ ప్రభుత్వం ప్రజల పైన భారాలు మోపుతున్నారని, ఆ భారాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ప్రజలలోకి తీసుకెళ్లి ఆ దుర్మార్గమైన ప్రభుత్వంపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయ కార్మికులు పనిచేస్తున్న కార్మికులు శ్రామికులు రైతులు మొత్తం కదిలి ఇలాంటి ప్రభుత్వాలకి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందుకూరి నాగేశ్వరావు సిఐటియు నాయకులు బొల్ల ధర్మ , ఇలాసాగరుపు నాగేందర్, కన్నయ్య, సత్యం, ఎస్కే మేరా, సీతమ్మ, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పాయం చొరవతో బస్ షెల్టర్ నిర్మాణానికి తొలగిన అడ్డంకి

**బూర్గంపహాడ్, మార్చి 2,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీలోని ఆరు గ్రామాల ప్రజలు బస్ షెల్టర్ నిర్మించాలని స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన ఆయన అటవీ శాఖ అధికారులతో మాట్లాడి బస్ షెల్టర్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయించారు. దీంతో ఆ ఆరు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పాయం కు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు జీవో విడుదల చేయాలి

### -ఏఐటీయూసీ డిమాండ్

**బూర్గంపహాడ్, మార్చి 2, ప్రభాతవార్త:**

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల జీవోను విడుదల చేయాలని ఏ టి యు సి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెవి రావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మీపురం ఫిమాకెమ్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం గడ్డం వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 2012 నాటి జీవో నెంబర్ 11 ప్రకారం వీడిఏ కలిపి చెల్లిస్తున్నారు. 15 సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు అనేక రేట్లు పెరిగాయని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అన్ స్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు తగ్గకుండా ఆపై క్యాడర్లకు అంతకంటే ఎక్కువగా నిర్ణయించి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు జీవోలు సాధించేందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపించిందని బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకే రాయితీలు కల్పించారని, పేదల పొట్టలు కొట్టి పెద్దల బొజ్జలు నింపుతున్నారని విమర్శించారు. బిజెపి మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చి నకార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఇందు కొరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో సంపన్నులు మరింత సంపన్నులుగాను పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు. రూపాయి విలువ పడిపోయి నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని దేశంలో 100 కోట్ల ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిందని సర్వే సంస్థలు వెల్లడించాయని అన్నారు. బిజెపి మత రాజకీయాలు చేస్తూ తక్షణ ప్రజా సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చుతుందని విమర్శించారు. కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బర్ల వెంకటేశ్వర్లు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్‌టీయూసీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సారపాక, ప్రభాతవార్త :**

టీఎన్‌టీయూసీ మిత్రపక్షాల యూనియన్ క్యాలెండర్‌ను శనివారం ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎం (హెచ్ఆర్) శ్యామ్ కిరణ్, చీఫ్ వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు, ఎస్టేట్ మేనేజర్ చెంగల్ రావు, హెచ్ఆర్ మేనేజర్లు చాంద్ బాషా, మురళి, సౌరవ్ ముఖర్జీ, రామకృష్ణ, టీఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఛైర్మన్ గల్ల నాగభూషయ్య, అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్ర ప్రసాద్, సెక్రెటరీ జనరల్ ముక్కు జీవన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు,మిత్రపక్షాల నాయకులు, వివిధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఆదివాసీలకు సీఆర్‌పీఎఫ్ నిత్యావసర వస్తువులు వితరణ

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్‌లోని పామేడు పోలీసు స్టేషన్ పరిధిలోని కొరుగుట్ట ఆదివాసీ గ్రామస్తులకు సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవసరమైన సైకిళ్ళు, వ్యవసాయ పరికరాలు, చీరలు, దుప్పట్లు, దోతీ, టీవీ, తదితర సామాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్ ఛత్తీస్‌ఘడ్ సెక్టార్ ఐజీ శ్రీరాకేష్ అగర్వాల్, డీఐజీ ఎస్‌కే సింగ్, మరో డీఐజీ రాజీవ్‌కుమార్‌లు మాట్లాడుతూ .. సివిక్‌యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలోని అటవీ ప్రాంత గ్రామంలోని ఆదివాసీలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. విద్య, వైద్యం, త్రాగునీరు, పేదరిక నిర్మూలనకు, సీఆర్‌పీఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కోరుగుట్ట, పంచాల, బట్టిగూడెం, రామవరం, జీడిపల్లి, గాదిగూడ, మేనగట్ట, తదితర గ్రామాలను అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు. చిన్న పిల్లలకు స్కూల్ డ్రెస్‌లు, బ్యాగులు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో 151 కమాండెంట్ శ్రీరంజన్‌ప్రకాష్, డిప్యూటీ కమాండెంట్ శ్రీలీలమోహన్‌కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ డా.నీరాజ్‌పాండే, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణా ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేయాలి

### -ప్రతి గ్రామానికి మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలి-బీఆర్ఎస్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ కన్వీనర్, కో.కన్వీనర్ కణితి రాముడు, ఎం.డి.జానిపాషాలు మాట్లాడుతూ.. వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని, తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ ఎండాకాలం లో త్రాగునీరు లేక,వర్షాకాలంలో కలుషిత నీరు వల్ల పడుతున్న మంచినీటి కష్టాలు చూసి చలించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ అనే బృహత్తర మైన పథకం తీసుకొని ప్రారంభించిన భగీరథ పథకం ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో దాదాపుగా 80 శాతం గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛ మైన మంచినీరు అందుతుందని, ఇది ముమ్మాటికీ కేసీఆర్ ముందుచూపుతో చేసిన మంచిపథకం అని, ఏదైతే లక్ష్యంతోటి తలపెట్టారో దానిఫలితాలు ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ద్వారా అందని గ్రామాలకు కూడా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని, ఆయాగ్రామాల్లో త్రాగునీటి కి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టి మంచినీటి సదుపాయం చేసే ఏర్పాట్లు చేయాలని తెలంగాణా స్వరాష్ట్ర కల నేరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, పార్టీ నాయకులు వాగే వెంకటేశ్వరావు, దామెర్ల శ్రీనివాసరావు, దబ్బాక మాజీ సర్పంచ్ భూక్య చందు, కుమ్మరికుంట సూర్య, తంతరపల్లి వెంకటేశ్వరావు, బిలపాటి లక్ష్మణరావు, బాణోత్ నగేష్ పాల్గొన్నారు.



# ఫలించిన ఐఎన్‌టీయూసీ కృషి

**- సింగరేణిలో అప్రెంటిస్ షిప్ ఎక్కడి వారికి అక్కడే**

రుద్రంపూర్, మార్చి 1 – ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో ఐటిఐ అప్రెంటిస్‌లను 11 ఏరియాలలో తీసుకోవడం జరిగింది, కొంతమంది అప్రెంటిస్ షిప్ లను వేరే ఏరియాకు ఇవ్వడం జరిగింది, ఇతర ఏరియాలో ఉండి అప్రెంటిస్ చేయాలంటే ఖర్చుతో కూడుకున్న ఇబ్బందులు కలగడంతో వారు ఇతర ఏరియాలో పడుతున్న ఇబ్బందులను ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కు తెలియజేయడంతో వారు అధినాయకత్వంకు తెలియపరచడం జరిగింది, దీనికి స్పందించిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి సంస్థ సీఎన్ఎండి ఎన్. బలరాం డైరెక్టర్లతో అలాగే హెచ్ఆర్డి జి.ఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజు మాట్లాడి వారిని వారి ఏరియాలలోనే తీసుకోవడం జరిగింది, ఈ సమస్యను పరిష్కరించిన ఐఎన్టియుసి నాయకులందరి కి, హెచ్ ఆర్ డి సిబ్బంది,విటిసి మేనేజర్ లక్ష్మణ్ వారి సిబ్బందికి సహకరించిన అధికారులకు రజాక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐటీఐ అబ్యర్థులు ఆయనకు కృత్ఞథలు తెలిపారు.

# తెల్ల రేషన్ కార్డు ఉందా...? లేబర్ ఇన్సూరెన్స్ పొందవచ్చు

**- బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

కొత్తగూడెం టౌన్, మార్చి 1 – ప్రభాతవార్త:



మీకు తెల్ల రేషన్ కార్డు ఉందా..? అయితే మీరు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కూడా పొందవచ్చునని, ఐదేళ్లకు కలిపి చెల్లించాల్సింది కేవలం రూ. 110 మాత్రమే అని, ఈ కార్డు ఉంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చునని కేంద్రం ఇచ్చే ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీదేవిపల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ గాంధీనాయక్ తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్డు పొందటం ఎలా..? దాని వలన లభించే బెనిఫిట్స్ వివరాలను వివరించారు . లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కావాలంటే... తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డును పొందవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఈ అవకాశం లేదన్నారు. ఏడాదికి రూ.22 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, ఐదు సంవత్సరాలకు కలిపి ఒకేసారి ఈ డబ్బులను చెల్లించాలని, మొత్తం రూ. 110 అవుతుందని తెలిపారు. 18 నుంచి 55 ఏళ్ల వయసు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులనో అన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలి. బ్యాంకు చలానా జత చేసి జిల్లా లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000 అందుతాయి. అలాగే ప్రమాద వశాత్తూ మరణం జరిగే రూ. 6,00000 ఇన్సూరెన్స్ అందుతుందని వివరించారు. ఒక ఇంట్లో ఇద్దరు అడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా రూ. 30,000లు అందుతాయి. ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ. 30,000 చొప్పున వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాస్ రావు రావుల రాము. శివాజీ. కవిత రఘు. అరుణ. రాజేష్. పవన్ కళ్యాణ్. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్‌ను సన్మానించిన బీఎంఎస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, మార్చి 1 – ప్రభాతవార్త:

ఏబికెఎంఎస్ కార్యదర్శి పి మాధవ నాయక్ నాయకత్వం లో సింగరేణి లో నూతనంగా నియమితులైన డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ గారిని కలిసి ఘనంగా సన్మానించిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు నూతన డైరెక్టర్ (ఆపరేషన్స్) సారథ్యంలో సింగరేణి మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని వారు అభిలాషించారు. అదేవిధంగా సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు కార్మికుల రక్షణ చర్యలు సంక్షేమ కార్యక్రమాలు మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత అంశాలుగా పరిగణించి సింగరేణి ఉన్నతికి కృషి చేయాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ ముఖ్య సంఘటన కార్యదర్శి టీ. ఎస్. పవన్ కుమార్, కేంద్ర ఉపాధ్యక్షులు రామ్ సింగ్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జి. వి. కృష్ణ రెడ్డి, కార్యదర్శిఉట్ల గణేష్ కోశాధికారి శ్రీ బాలకృష్ణ, ఠాగూర్, మోహన్ రావు, ఠాగూర్, రంజిత్ కుమార్, ప్రకాష్, జు. వెంకటేశ్వర్లు కార్యదర్శి పెన్షనర్స్ అసోసియేషన్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు, ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల, రాకేష్, భాగ్యలక్ష్మి, భానుప్రియ, గాయిత్రి తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన చీకటి కార్తీక్

కొత్తగూడెం టౌన్, మార్చి 1 – ప్రభాతవార్త:



నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృష్ట్యా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగించునున్న ముస్లిం సోదర సోదరిమణులపై ఆ అల్లాహ్ దయ చల్లగా ఉండాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ కోరారు. శనివారం రంజాన్ చంద్రవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభం కాబోతుతున్న నేపథ్యంలో ఈ రంజాన్ మాసం అందరికీ మంచి జరగాలని ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పండగ సామరస్యతను కాపాడాలి అదేవిధంగా ఐక్యతగా నెలరోజుల పాటు రంజాన్ మాసాన్ని ఆధ్యాత్మికంగా ఆస్వాదించాలని ఆయన కోరారు. మరోసారి జిల్లా ప్రజలకు రంజాన్ మాస శుభాకాంక్షలు ఈ సందర్భంగా చీకటి కార్తీక్ తెలియజేశారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసులు

*వర్ధన్నపేట, మార్చి 1, ప్రభాత వార్త:*

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద జాతీయ రహదారి 563పై మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీక్ అయి పెద్ద గుంతలు పడటంతో రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రయాణికులు గాయాల పాలవుతున్నారు. ఈ విషయంపై ఇటీవల పలు దినపత్రికలు కూడా వార్తను ప్రచురించాయి. ఈ విషయంపై వర్ధన్నపేట ఎస్సై రాజు స్పందించారు. వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు, సిబ్బంది, మిషన్ భగీరథ ఠిజూళీ దీని శ్రీనివాస్, ఏఈ ఫణింద్ర, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ వారి సిబ్బందితో కలిసి శనివారం రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నూతన డైరెక్టర్‌ను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, మార్చి 1 – ప్రభాతవార్త:



టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో డైరెక్టర్ అపరేషన్ ఎల్ వి సూర్యనారాయణ పదవి భాద్యతలు స్వీకరించిన తర్వాత కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో శనివారం విధులలో ఉన్నవారిని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో టీబీజీకేఎస్ కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, నాగల్లి వెంకటేశ్వర్లు,సెంట్రల్ కమిటీ మెంబర్ రాసూరి శంకర్, కాగితపు విజయ్ కుమార్, మీసాల మురళి, ఫిట్ సెక్రటరీలు సూర్యనారాయణ, సూరజ్, వెంకటేశ్వర్లు, ఈశ్వర్, తిరుపతి, రవి వర్మ, జైపాల్, అమరేందర్ అనుదీప్, కళ్యాణ్, ఇమ్రాన్, సుధాకర్, మనోహర్, రవి టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్‌మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నయీంఖురేషి

కొత్తగూడెం టౌన్, మార్చి 1 – ప్రభాతవార్త:



ఆదివారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతవారం 24 గంటలు షాపులకు పర్మిషన్ ఇవ్వడం పట్ల నయీమ్ ఖురేషి హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ముస్లిం సోదరుడు నెలరోజుల ఉపవాస దీక్షలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాల మౌలిక సదుపాయాలు అందే విధంగా ముస్లిం సోదరులకు, 24 గంటలు షాపులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అదేవిధంగా రాష్ట్ర మైనారిటీ నాయకులు, నయీమ్ ఖురేషి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ని కలిసి, భద్రాద్రి జిల్లాలోని మసీదులకు, "పోలీస్ సిబ్బంది,విద్యుత్, మున్సిపాలిటీ క్లీనింగ్, అందుబాటులో ఉండే విధంగా మరికొన్ని అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, నయీమ్ ఖురేషి గారితో ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వామిత్ర చౌహాన్ ను అభినందించిన జిల్లా కలెక్టర్....

కొత్తగూడెం టౌన్, మార్చి 1 – ప్రభాతవార్త:



వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్‌తో గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతూ ప్రపంచంలోనే అతి చిన్న వయసులో మొక్కలు నాటుతున్న చిన్నారిగా ప్రపంచ రికార్డు నమోదు చేసుకున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్ జిల్లా కలెక్టర్ ను మరాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వామిత్ర లాంటి చిన్నారి జిల్లాకే గర్వకారణమని వెల్డన్ బేటా అని అభినందించారు ప్రతిరోజు మొక్కలు నాటుతూ రికార్డులోకి ఎక్కడం నిజంగా గర్వకారణం అన్నారు. ప్రతిరోజు మొక్కలు నాటుతూ ప్రపంచంలోనే అతి చిన్న వయసు కలిగిన మొట్టమొదటి చిన్నారిగా రికార్డు నమోదు చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అన్నారు. తల్లితండ్రులు పిల్లలకు మొక్కలు నాటే అలవాటును విధిగా నేర్పాలన్నారు ప్రతి ఒక్క పౌరుడు పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ చిన్న వయసులోనే సమాజ స్పృహ కలిగి ఉండడం ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు మొక్కలు నాటుతూ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకోవడం శుభసూచికం అన్నారు చిన్నారి విశ్వామిత్ర చౌహాన్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏరియాలో 108 శాతం బొగ్గు ఉత్పత్తి

## - వివరాలు వెల్లడించిన ఏరియా జీఎం శాలెంరాజు



రుద్రంపూర్, మార్చి 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా - ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా కొత్తగూడెం ఏరియా 2024-25 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 11.39 లక్షల టన్నులకు గాను 12.30 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 108 ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగింది. రోడ్డు, రైల్ ద్వారా 12.82 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగింది. అదే విధముగా ఈ నెలలో (ఫిబ్రవరి) జెవిఆర్ సిహెచ్ నుండి 221 రేకుల బొగ్గు రవాణా జరుగగా, రుద్రంపూర్ సిహెచ్‌పి నుండి 67 రేకుల బొగ్గు రవాణా చేసి మొత్తంగా 288 రేకుల బొగ్గు రవాణా చేసి రోజుకు సగటున 10.29 రేకులు డిస్పాచ్ చేశామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఫిబ్రవరి వరకు వికే ఓసికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని మినహాయించినట్లయితే 126.84 లక్షల టన్నులకు గాను 126.65 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 100 శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని అన్నారు. అదే విధముగా 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఫిబ్రవరి వరకు 146.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది. అలాగే మన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం సాధించడంలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

# మాదిగ అమరవీరులకు నివాళులు

గంగారం మార్చి01ప్రభాతవార్త

గంగారంలో ఎమ్ఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ సారథ్యం లో లక్ష్యసాధన కోసం అమరులు చూపిన ఉద్యమస్ఫూర్తి, నడిపిన పోరాటం చరిత్రాత్మకమైనదన్నారు. పోరాటాల ద్వారా ఎస్సి వర్గీకరణ సాధించామని, అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం మందకృష్ణ మాదిగ సారథ్యంలో శ్రమిస్తూ, భవిష్యత్తు తరాలకు అమరుల త్యాగాలు చరిత్రగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెరక కిరణ్, రామస్వామి, లాలయ్య, జన్ను యాకయ్య, దార చిరంజీవి పాల్గొన్నారు.



# దివ్యాంగులకు యూడీఐడీ నంబర్‌ను కేటాయించాలి

## - సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను కేటాయించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్‌లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్థులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యంగల వారికి వైకల్యశాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీచేయాల్సి ఉంటుందన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవాకేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్‌బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్ లను తయారు చేయాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.




# బీరప్ప కామరాతి కళ్యాణోత్సవానికి 30వేల విరాళం

బచ్చన్నపేట, మార్చి1 ప్రభాతవార్త :

తమ్మడపల్లి గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవానికి సామాజిక సేవకర్త, కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యనాథ్ విరాళం అందించారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో త్వరలో జరగబోయే శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి తనవంతు సహాయంగా రూ.30వేలు తమ్మడపల్లి గొల్ల కురుమ సంఘానికి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు బీరప్ప ఆశీస్సులు విద్యనాథ్‌కు ఎల్లప్పుడూ ఉంటాయని, బీరప్ప కళ్యాణానికి రావలసిందిగా ఆయనను కోరారు. తాజా మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, కోడవటూర్ మాజీ డైరెక్టర్ స్థానిక రాజు, పెద్ద కురుమ మేకల మల్లేశం, గొరిగే బాలరాజు, మేకల మహేష్ పాల్గొన్నారు.






# విద్యార్థులు ఉన్నతంగా రాణించాలనే విజయోస్తూ కార్యక్రమానికి శ్రీకారం

## - పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, మార్చి1 ప్రభాతవార్త :

పదవ తరగతి విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, పదిఫలితాల్లో వారు ఉన్నతంగా రాణించాలనే లక్ష్యంతో విజయోస్తు అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఎక్కడా కూడా ఎన్నడూలేని విధంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగాపదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా పంచ సూత్రాలతో విజయోస్తు లేఖను తానే స్వయంగా లిఖించి, విద్యార్థులకు అందజేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, పదవ తరగతి



చదువుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మంచిగా తింటున్నారా? ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? ఎలా చదువుతున్నారు? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులు రాసిన గ్రాండ్ టెస్ట్ ల మార్కుల గురించి ఆరా తీశారు. పది వార్షిక పరీక్షలకు మరో 20రోజుల సమయం మాత్రమే ఉందని, చాలాజాగ్రత్తగా ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి క్షణం ఎంతో కీలకమని, సమయానికి విలువనివ్వాలని, ప్రత్యేక తరగతుల్లో వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, గణితాన్ని ఎక్కువగా సాధన చేయాలని, విజయోస్తు అభ్యాస దీపికను పూర్తిచేయాలని, ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని, నిరంతరం ఇష్టంతో కష్టపడి బాగా చదవాలని, సమయానూగుణంగా ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, ఎటువంటి ప్రతికూల ఆలోచనలు లేకుండా హాయిగా నిద్రించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పది పరీక్షల సన్నద్ధతకు విద్యార్థుల భవిష్యత్తు తొలి గెలుపుపై విజయం చేకూరేలా కలెక్టర్ స్వయంగా పంచ సూత్రాల లేఖను లిఖించారు. అందులో ప్రణాళికాబద్ధంగా చదవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గత ప్రశ్న పత్రాలను సాధన చేయాలని, మానసిక ఒత్తిడిని అధిగమించాలని, మంచి ప్రతిభా నైపుణ్యాలను అలవర్చుకోవాలి అంటూ విజయోస్తు లేఖను విద్యార్థులకు అందించారు. లక్ష్యంలేని ప్రయాణం చుక్కాని లేని నావ లాంటిదని, సరైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు ఎంతగానో శ్రమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియాబేగం, ఏఎంఓ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్రీనివాసులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత బోనాలు

నర్మెట, మార్చి1 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలో గత పది సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన దుర్గామాత బోనాలను గత నాలుగు సంవత్సరాల క్రితం బోనాలు సమర్పించుకున్నారు. ఆరు సంవత్సరం నుండి దుర్గామాతకు బోనాలు సమర్పించలేదు. కాగా, శనివారం రోజున నైవేద్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా బంధుమిత్రులు గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలోపండగ వాతావరణం నెలకొంది. పాడిపంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలను చల్లంగా చూడాలని ఆ దుర్గామాతను వేడుకున్నారు.

# పూర్ణాహుతితో ముగిసిన శివరాత్రి మహోత్సవాలు

## - రెండు రోజులు కొనసాగనున్న తిరణాలు

## - హుండీ ఆదాయం రూ.3.80 లక్షలు

మధిర మార్చి 1 ప్రభాతవార్త :



మధిర పట్టణంలోని వైరా నది సమీపాన వేంచేసి ఉన్న శ్రీ మహిమాన్విత మృత్యుంజయ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని ఆలయంలో ప్రధాన అర్చకులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ శర్మ, ఫణికుమార్ శర్మ ఇతర అర్చకుల తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి హోమ క్రతువును నిర్వహించారు. వైదిక ఆగమన సాంప్రదాయాల మేరకు ఈనెల 25 నుంచి ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవ వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉత్సవ నిర్వహణ హాయ్ రా సాధన సభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో ఈవో జగన్మోహన్ రావు నేతృత్వంలో మండల తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, సిఐడి మధు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ విద్యుత్ శాఖ ఏఈ అనిల్ కుమార్ లతో కూడిన అధికారుల పర్యవేక్షణలో ఉత్సవాలు కొనసాగాయి. కాగా ఆలయ పరిసరాల్లో నిర్వహించే తిరునాళ్ల వేడుకలు మరో రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైరా ఏసిపి రెహమాన్ నేతృత్వంలో సర్కిల్ సీఐ మధు పర్యవేక్షణలో ఆలయ పరిసరాల్లో పటిష్టమైన బందోబస్తును కొనసాగిస్తున్నారు.

### - హుండీ ఆదాయం రూ.3.80 లక్షలు

మహాశివరాత్రి సందర్భంగా భక్తులు నుండి హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని శనివారం ఆలయ ఆవరణలో లెక్కింపు నిర్వహించారు. ఈవో జగన్మోహన్రావు, కూసుమంచి ఆలయ ఈవో శ్రీకాంత్ పర్యవేక్షణలో లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు. రూ3,80427లు హుండీ ఆదాయంగా వచ్చినట్లు ఈవో జగన్మోహన్రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ శివాలయం కమిటీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు ఆలయ అర్చకులు ఎండోమెంట్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# దేశ భవిష్యత్తులో యువతరానిదే కీలకపాత్ర

## - సీఐ మధు

మధిర మార్చి1 ప్రభాతవార్త :



దేశభవిష్యత్తు నేటి విద్యార్థులు యువత చేతుల్లోనే ఉన్నాదని మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు అన్నారు. శనివారం పట్టణంలోని టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల హెచ్ఎం వై.ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ మధు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో మొదటి మెట్టైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఉజ్వలమైన భవిష్యత్తును లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగుతూ, భావి భారత పౌరులుగా తమ బాధ్యతలు గుర్తెరిగి దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని సూచించారు. అనంతరం మధిర పట్టణ పెద్దలు, కవి పుల్లఖండం చంద్రశేఖర్ దాతృత్వంతో పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని ఆశిస్తూ పరీక్షా సామాగ్రి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాధవరపు నాగేశ్వరరావు, పుల్లఖండం చంద్రశేఖర్, బాబ్లా,సిపిఎస్, మాటూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, శ్రీహరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతిగా సహకార సంఘాలు

ఎర్రుపాలెం, మార్చి 1, ప్రభాతవార్త:



సహకార సంఘాలు రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ సహకార సంఘ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అయ్యవారిగూడెం సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని అయ్యవారిగూడెం సొసైటీలో సంఘ సభ్యురాలైన నర్సింహాపురం గ్రామానికి చెందిన గామాసు నారాయణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ సహకార సంఘంలో నారాయణమ్మకు సభ్యత్వం ఉండటంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.50వేల బీమా చెక్కును ఆమె భర్త జోగయ్యకు సొసైటీ అధ్యక్షుడు సాంబశివరావు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ దివ్య, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, క్యాషియర్ మౌనిక, జానీ, సొసైటీ సిబ్బంది మురళీ, రమణారెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు లేని పాఠశాలల తనిఖీ

ఎర్రుపాలెం, మార్చి 1, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ శనివారం మండల పరిధిలోని విద్యార్థులు లేని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. చొప్పకట్లపాలెం హరిజనవాడ, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల, కొత్తగోపారం గ్రామంలో భవనం లేని ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మురళీమోహన్‌రావుకు పలు సూచనలు చేశారు. చొప్పకట్లపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో పాఠశాలల చుట్టూ ప్రహరీగోడతో మంచి వాతావరణంలో పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం పాఠశాలలు తిరిగి ప్రారంభించడానికి పాఠశాలలో అవసరమైన వాటిని గుర్తించారు. ఆయన వెంట ఎంఈవో మురళీమోహన్‌రావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మారాబత్తుల లింగయ్య ఉన్నారు.



# ఘనంగా శ్రీవారికి సర్వాంగాభిషేకాలు

ఎర్రుపాలెం, మార్చి 1, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పల్లకిలో మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

శాయంపేట, మార్చి 1 , ప్రభాతవార్త:

శాయంపేట మండలం హుస్సేన్ పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో భూతాల వీరన్న మృతి చెందారు. ఈ మేరకు శనివారం ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ గ్రామంలో సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకుని వివిధ కారణాలతో సంఘంలోని సభ్యులు మరణించినట్లయితే వారి కుటుంబానికి సంఘం నుంచి ఐదు వేల ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా భూతాల వీరన్న కుటుంబానికి సంఘం తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుండెకారి రాజేందర్ గుజ్జుల రవీందర్ జీ, మారుజోడి నిరంజన్, తుమ్మరపల్లి గోపాల్ రావు, భాస్కర్, భూతాల రాజు, లడే శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారు

## - మార్చి 01 న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ముదిగొండ ప్రభాతవార్త :

ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ, బొడ్డు అనిల్ మాదిగ, అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో ముఖ్యఅతిథిలుగా మండల ఇన్చార్జులు నూకల నాగేశ్వరరావు మాదిగ, లంజపల్లి బద్రం మాదిగ లు పాల్గొని మాట్లాడుతూ మాదిగ అమర వీరులారా జాతి త్యాగ ధనులారా మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు.మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ గారి సారథ్యంలో మీ యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తాం.. భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తాం యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళులు అర్పిస్తున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి. హెచ్ పి యస్ మండలం అధ్యక్షులు గుంజులూరి రాంబాబు, యం. యస్. పి. మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్ మాదిగ మండల సీనియర్ నాయకులు ఎంగ్రాతి నాగరాజు మాదిగ నారపొంగు కిరణ్ నారాపొంగు జాని అడపా నాగేంద్రబాబు కట్టకూరి రాంప్రసాద్ లంజపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# 10 విద్యార్థులకు క్రమం తప్పకుండా స్టడీ అవర్స్ నిర్వహించాలి

**-రాత్రి 11 గంటలలోపు నాకు ఫోటోలు పంపాలి**
**-హెచ్ఎం, వార్డెన్, సబ్జెక్ట్ టీచర్లు రాత్రి బస చేయాలి**
**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :




పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులలో చదువులో వెనకబడ్డ పిల్లలకు రాత్రి ఉదయం స్టడీ అవర్స్ ప్రతిరోజు తప్పని సరిగా జరిగేలా చూసి హెచ్ఎం వార్డెన్ మరియు సబ్జెక్ట్ టీచర్లు పిల్లలతో పాటు రాత్రి బస చేయాలని వాటికి సంబంధించిన ఫోటోలు రాత్రి 11 గంటల లోపు తనకు పంపించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత హెచ్ఎం వార్డెన్ లకు ఆదేశించారు. శనివారం బీఈడీ కళాశాలలో హెచ్ఎం వార్డెన్ లతో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు చేపట్టవలసిన కార్యాచరణ పై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు గడువు దగ్గర పడుతున్నందున స్పెషలాఫీసర్లు, ఏటీడీవోలు, హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక బాధ్యతను తీసుకొని పిల్లలందరూ పరీక్షలు బాగా రాసేలా వారికి అవగాహన కల్పించాలని, ప్రీ ఫైనల్ పరీక్షలు కాగానే పేపర్ కరెక్షన్ చేసేటప్పుడు పిల్లలు రాసిన విధానాన్ని గమనించి వారికి తప్పులు లేకుండా పరీక్షలు రాసేలా చూడాలని, సబ్జెక్ట్ టీచర్లు పిల్లలకు సబ్జెక్టుల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని, పదవ తరగతి పిల్లలకు ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తరగతి గదులు, వంటగది, డైనింగ్ హాల్, డార్మెటరీ శుభ్రంగా ఉంచుకోవాలని, ఎండాకాలం సమీపిస్తున్నందున పిల్లలకు ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హెచ్ఎం వార్డెన్ ల తో పాటు టీచర్లు ఎవరు సెలవులు పెట్టకూడదని, అత్యవసరముగా సెలవు పెట్టదలుచుకుంటే ఏటీడీవో, డిడి దృష్టికి తీసుకొని పోయి పర్మిషన్ తీసుకోవాలని, ఏటీడీవోలు తమ పరిధిలోని పాఠశాలలను రాత్రిపూట మాత్రమే విజిట్ చేయాలని, స్టడీ అవర్స్ లో పిల్లలు హోంవర్క్ చేస్తున్నది లేనిది చూడాలని, పరీక్షలు అంటే పిల్లలు భయపడకుండా వారి కదలికలను గమనించి వారికి ధైర్యం చెప్పి పిల్లలందరూ పరీక్షలు బాగా రాసేలా చూసి ప్రతి ఇన్స్టిట్యూషన్లో అత్యుత్తమ గ్రేడ్ లో పిల్లలందరూ పాసయ్యేలా చూడాలన్నారు. త్వరలో పాఠశాలల వారీగా కెరియర్ గైడెన్స్ ప్రేరణ కార్యక్రమాలు ఆ మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రారంభిస్తామని సంబంధిత ఏటీడీవోలు హెచ్ఎంలు పదవ తరగతి చదివిన తర్వాత ఏ రంగంలో స్థిరపడతారో పిల్లల్లో దాగి ఉన్న గోల్ గురించి తెలుసుకొని అధికారులు ఇచ్చే సలహాలు సూచనలను పిల్లల అర్థం చేసుకునేలా వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. ప్రతి పాఠశాలలో మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే చేయిస్తామని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ వల్ల వంట పాత్రలకు ఇబ్బంది అవుతుందని తన దృష్టికి వచ్చినందున వంట పాత్రలు అలాగే ప్రతి పాఠశాలలో బెంచీలు సరఫరా చేస్తామని, ఆర్ఓ ప్లాంట్ మరియు సెప్టిక్ ట్యాంక్, బాలికల పాఠశాలలకు కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తామని, లేబరేటరీలు డెవలప్ చేయడానికి అన్ని రకాల సామానులు ఈ ఎండాకాలం సెలవులు కాగానే సమకూరుస్తామని, పిల్లలకు మాత్రం నాణ్యమైన విద్యను అందించడానికి అందరూ ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటీడీవోలు అశోక్ కుమార్, జహీరుద్దీన్, చంద్రమోహన్, రాధమ్మ ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి

**-హెచ్ఎం,వార్డెన్,ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలి**
**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :




గిరిజన విద్యార్థినీ విద్యార్థుల చక్కటి చదువు, మెనూ ప్రకారం భోజనంతోపాటు వారి వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా సంబంధిత హెచ్ఎం వార్డెన్ మరియు ఏఎన్ఎంలు సమన్వయంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని హెచ్ఎం వార్డెన్ మరియు ఏఎన్ఎం లకు గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం పై తీసుకోవలసిన చర్యలపై ఒకరోజు నిర్వహించిన వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 24 గంటలు వారు పనిచేస్తున్న చోట ఉండి ప్రతిరోజు పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, అనారోగ్యానికి గురి అయిన పిల్లలను వేరేచోట ఉంచి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల యొక్క వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేయాలని, అలాగే పాఠశాలల్లో ఉన్న సిక్ రూమ్ శుభ్రంగా ఉండేలా చూడాలని, అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను దగ్గర్లోని పీహెచ్సీ కి తీసుకెళ్లి వైద్యం చేయించాలని, విద్యార్థికి అనారోగ్యం తీవ్రంగా ఉంటే ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలని ఈ విషయాన్ని హెచ్ఎం ద్వారా పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. మీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉండే డాక్టర్లతో, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెచ్ఈఓ లతో కోఆర్డినేషన్ లో ఉంటూ ప్రతినెల విద్యార్థులకు వైద్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని, పాఠశాలల్లో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని, కిషోర బాల బాలికలకు అవసరమైన కౌన్సిలింగ్ మహిళా డాక్టర్లచే ఏర్పాటు చేయించాలని అన్నారు. సిక్ రూమ్ లో తగినంత గాలి వెలుతురు ప్రసరించేలా చూడాలని, ఉపయోగించిన బెడ్లు, బెడ్ షీట్స్ బ్లాంకెట్స్ పిల్లో కవర్స్ మార్పించి ఉతికించి శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించేలా చూసి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దుస్తులు రోజు మార్చుకునేలా చూడాలని, పాఠశాలల్లో శుభ్రమైన మంచినీరు ఎప్పుడూ గదిలో అందుబాటు ఉండేలా చూసి, సిక్ ఉన్న విద్యార్థులు సాత్వికంగా ఆహారం తీసుకొని సమయానుకూలంగా మందులు వేసుకొనేలా చూడాలని అన్నారు. పనికిరాని వస్తువులు సంబంధం లేని వస్తువులు ఏవి సిక్ రూములో ఉంచకూడదని, పిల్లలు ఎవరైనా ఇంటికి వెళ్లేటప్పుడు వారి తల్లిదండ్రులకు వారి ఆరోగ్య సమస్యల గురించి తెలియజేయాలని, తిరిగి వచ్చిన తర్వాత పిల్లల ఆరోగ్య పరిస్థితి ఎట్లా ఉన్నది గమనించాలని అన్నారు. ఏఎన్ఎంలు మీ దగ్గరలో ఉన్న పీహెచ్సీ నుండి తగినన్ని మందులు తీసుకొని అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు గనక ఇవ్వకపోతే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని, పాఠశాలల్లోని పరిసరాలు వంటగది శానిటేషన్ పరంగా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో పనిచేసే ఎన్ఎంలకు మెడికల్ కిట్లు త్వరలో అందిస్తామని విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యపరంగా మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మణెమ్మ, విజయలక్ష్మి, ఏ సీఎంవో రమణయ్య, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, హెల్త్ కమాండ్ సెంటర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్య, ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్లు, పీహెచ్సీ డాక్టర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం .. రమణీయం రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది గోపాలమురళీకృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం ఇరువురు భక్తులు విరివిగా విరాళాలు సమర్పించారు. కరీంనగర్ జిల్లా, గంగాధర్ మండలం, కొండయ్యపల్లి గ్రామానికి చెందిన రెండ్ల కిషన్,కల్పన దంపతులు శ్రీ స్వామివారి గోశాల, అన్నదాన కార్యక్రమాల కోసం మొత్తం రూ. 2,00,232లు విరాళంగా అందించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



# అనుమానాస్పదంగా యువకుడు మృతి

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలంలోని అనుమానాస్పదంగా ఒక యువకుడు మృతి చెందిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలోనే నక్క మనోహర్ (22) అనే యువకుడు శుక్రవారం రాత్రి వాళ్ల ఇంటి ఆవరణంలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని విగతజీవిగా పడి ఉండగా మనోహర్ పెదనాన్న శనివారం ఉదయం చూసి కుటుంబ సభ్యులకు తెలపడంతో చెట్టుకు వేలాడుతున్న మనోహర్ మృతదేహాన్ని కిందికి దించారు. స్థానిక పోలీసులకు తండ్రి రాంబాబు తన కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నట్లు ఫిర్యాదు చేయగా స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు.




# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

**సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ. లు యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలి**

**మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**



*ఖమ్మం, మార్చి 01, ప్రభాత వార్త :*

ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి. నెంబర్ జనరేట్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం రాష్ట్ర సెర్ప్ సి.ఈ.ఓ. డి. దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులతో మాట్లాడుతూ,.. జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏడిఎం, సంబంధిత అధికారులకు యూ.డి.ఐ.డి. దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సంయుక్తంగా పనిచేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగు తుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. సదరం సర్టిఫికెట్ నుంచి యూ.డి.ఐ.డి. కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యూ.డి.ఐ.డి. కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ. డిజెబిలిటి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు ఏర్పాటు సందర్భంగా దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నూతనంగా అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో చేయూత పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాల లో ఘనంగా వార్షికోత్సవం వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం మార్చి 1, ప్రభాత వార్త:*



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస నగర్ లోని గీతాంజలి పాఠశాలలో నిర్వహించిన పాఠశాల 22 వ వార్షికోత్సవ వేడుకలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇ .సోమశేఖరశర్మ , గౌరవ అతిథులు మువ్వ శ్రీనివాసరావు, గుర్రం కాంతారావు జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ ుతూ.. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని అలాగే నేటి పోటీ ప్రపంచంలో తల్లిదండ్రుల ఆకాంక్షల కణుగుణం విద్యనభ్యసించాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ టి .వి.అప్పారావు మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుంచి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తు న్నామని, ఉత్తమ క్రమశిక్షణతో విలువలతో విద్యనందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకణుగుణంగా, పూర్తి మౌలిక వసతులతో, డిజిటల్, కంప్యూటర్ విద్యకు, ఐ.ఐ.టి ఫౌండేషన్ బలంపియాడ్ విద్యకు, అధిక ప్రాధాన్యతనిస్తున్నామని పేర్యాన్నారు . పాఠశాల డైరెక్టర్లు.టీ పద్మ అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు. పాల్గొన్నారు.

## అట్టహాసంగా టైనిటాట్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం మార్చి1, ప్రభాత వార్త:*



టైనిటాట్స్ హైస్కూల్ 25వ వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ) వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ ముఖ్య అతిథిగా, రాజ్యసభవద్ది రవిచంద్ర, జిల్లా కలెక్టరు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ 44వ డివిజన్ కార్పోరేటర్ పి. విజయ వెంకటరమణ, హైకోర్టు న్యాయవాది మహ్మద్ అసద్, యం.పి.జే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీ, కె. అనంతరాములు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి, ముఖ్య అతిథి జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మమాట్లాడుతూ... టైనిటైట్స్ హైస్కూల్ క్రమశిక్షణకు, విద్యా విలువలకు మారుపేరుగా ఉంటుందని, యాజమాన్యం శ్రద్ధతో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ శెట్టి భాస్కర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పాజిటివ్ దృక్పథంతోనే విజయం సాధ్యం

**10వ తరగతి వీడ్కోలు సభలో సర్వజ్ఞ డైరెక్టర్ నాగేంద్ర కుమార్**

*ఖమ్మం విద్యా విభాగం మార్చి 1, ప్రభాత వార్త:*



ఖమ్మంలోని వీడివోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగింది. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల, ఉపాధ్యాయుల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను, మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఒక పాజిటివ్ దృక్పథం లో ఆలోచించాలని, ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకొని భవిష్యత్ గురంచి ఆలోచించి కష్టపడి చదవాలని డైరక్టర్ నాగేంద్ర కుమార్ అన్నారు. అంతేకాక సర్వజ్ఞ స్కూల్లో చదువుతో పాటు ఆటలు, పాటలు, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి వాటిని అభివృద్ధి చేస్తూ విద్యార్థులను ఆల్రౌండర్ గా తయారు చేస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో స్నేహపురితంగా ఉండాలని అన్ని విషయాలు వారితో చర్చించి వారి సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు. కె. నీలిమ మాట్లాడుతూ, పిల్లల ఉన్నతికి అహర్నిశలు పరితపించే తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, ముఖ్యంగా తల్లిని గౌరవించాలని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించి, సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలి. కష్టపడి చదివి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. అని అన్నారు. అదే విధంగా ఏ రకమైన ఒత్తిడి కి లోను కాకుండా సబ్జెక్టులపై పూర్తి అవగాహన పెంచుకొని కష్టపడి చదవాలని సూచించారు. ఈ వేడుకలో విద్యార్థులు ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు భావోద్వేగంతో ఒకరినొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ వేడుక విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

## విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి :**

**తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్**

*ఖమ్మం విద్యా విభాగం మర్చి 1, ప్రభాత వార్త:*



శ్రీచైతన్య గ్లోబల్ విస్తా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రుద్రమ్మ కోట రోడ్లోని శ్రీచైతన్య గ్లోబల్ విస్తా పాఠశాలలో మొదటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ హాజరయ్యారు. ఈ వార్షికోత్సవం ఒక సంవత్సరం విలువైన కృషి అంకితభావానికి మాత్రమే కాకుండా మన విజయాలను ప్రతిబింబించే వేడుకగా పనిచేస్తుంది అని, మొట్టమొదటగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రేష్ఠతకు వారి అచంచలమైన నిబద్ధత కోసం హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ రవితేజ్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు సెల్ ఫోన్ కాకుండా పుస్తకాల అలవాటు పెంచాలన్నారు. పుస్తకం అనేది వీసా లేకుండా విశ్వదర్శనం చేయిస్తుందన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ 2008లో కేవలం 135 మంది విద్యార్థులతో ఒకే ఒక్క క్యాంపస్లో ప్రారంభమైన శ్రీచైతన్య జూనియర్ కళాశాల నేడు పాఠశాల స్థాయిలోకూడా శాఖోపశా ఖలుగా విస్తరించిందన్నారు. తమ విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆరుప్యూచర్ పాత్వేస్ తో పాటు, సిమినర్స్, మెవరిక్స్ లెర్నిగ్ ఆప్రోచ్ వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ అంతర్జాతీయ ప్రమాణాలతో భవిష్యత్ లో విద్యార్థుల అవసరలకు అణుగు ణంగా ఏర్పాటు చేయడం జరిగింద అని తెలిపారు. శ్రీచైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మల్లెంపాటి గీతిక, ఎ.జి.యం. చేతన్ మాధుర్, కోఆర్డ్నిటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ జయసుధ, విజయ కుమార్, నీరజ, ఇష్మయిల్, రవి కుమార్, ఇన్చార్డ్జి, డీన్స్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భవననిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభలను జయప్రదం చెయ్యండి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 01:**



భవననిర్మాణ కార్మికుల సంఘం భద్రాద్రి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి అని మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం బిల్డింగ్ యూనియన్ నాయకులతో ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్ హాజరైనారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన పోరాటాల ఫలితంగానే ఆనాడు కేంద్ర హోం మంత్రి కామ్రేడ్ ఇంద్రజిత్తు గుప్తా, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చతురానన మిశ్రా, ఆధ్వర్యంలో1996 లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది అని దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రం భవనం మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకోవాలని చూస్తుంది అని, తెలంగాణ వ్యాప్తంగా 2009 నుండి వెల్ఫేర్ బోర్డు ద్వారా 11 రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందనీ ప్రస్తుతం ప్రమాద మరణంకు 6.30,000,సహజ మరణంకు 1.30,000, వివాహ, ప్రసూతికి కానుకగా 30 వేల రూపాయలు సంక్షేమ పథకాల బోర్డు ద్వారా ప్రభుత్వ అందిస్తుందిఅని ఈ పథకాలు భవన నిర్మాణ కార్మికులకు కొంతమేరకే రక్షణగా ఉన్నాయనీ ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తమిళనాడు, కర్ణాటక, కేరళ, వంటి ఇతర రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్న పించన్ పిల్లలకు స్కాలర్షిప్ లు, సొంత వసతి గృహములు, వంటి పథకాలు అమలు చేస్తున్నటువంటి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలి అని ఉన్న పథకాలకు నిధులు పెంచాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు మేలపుర సురేందర్ రెడ్డి, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సర్వ కృష్ణ, భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల నాయకులు చుంచు వీరాలు, రాయపూడి రాజేష్,ముద్దిశెట్టి నరసింహారావు, రెడ్డిబోయిన వెంకన్న, అక్కినపల్లి నాగేంద్రబాబు, వేపూరి శ్రీను, సంతోష్, బాలకృష్ణ, సబ్కా పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.




# రామాలయం లో ప్రతిష్టాపన మహోత్సవాలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 01:**



మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న రామాలయం,లక్ష్మీ గణపతి ఆలయం, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయం వంటి ఉపాలయాలతో నవగ్రహ మండపంతో అత్యద్భుతంగా రూపుదిద్దుకున్న రామాలయంలో ప్రతిష్టాపన మహోత్సవాలు మార్చి 4వ తారీఖు నుండి 9వ తారీకు వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని మార్చి 9 వ తారీకు ప్రతిష్టాపనకు ముహూర్తం ఖరారైన సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో ఆహ్వాన పత్రికను ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. అత్యంత సుందరంగా ముస్తాబై మార్చి 9న ప్రతిష్టాపన కార్యక్రమం చేసుకుంటున్నందున భక్త మహాశయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం నిర్వహించే మహా అన్నదానం కార్యక్రమంలో తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు,భక్త మహాశయులు పాల్గొన్నారు.

# ఘనంగా గొడిశాల జన్మదిన వేడుకలు

**పినపాక ప్రభాత వార్త, మార్చి 1 :**





కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘ కాలం నుంచి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన గొడిశాల రామనాథం 73వ జన్మదిన వేడుకలు ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తల నడుమ రామనాథం చేతుల మీదుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ తాను 1974 నుంచి నేటి వరకు అయిదు దశాబ్దాలుగా పార్టీలో ఉంటూ పార్టీ కోసమే పనిచేస్తున్నానని, రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అన్నారు. పలు పార్టీల రాజకీయ నాయకులు తనని ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన,తాను మాత్రం పార్టీ మారకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతున్నానని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి,వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా అయన భూపాలపట్నంలోని అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు చాక్లెట్లు మిఠాయిలను పంచి,పినపాక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరటిపండ్లు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పినపాక ప్రభాత వార్త, మార్చి 1 :**

మండల పరిధిలోని జానంపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు భద్రాచలం పట్టణానికి చెందిన సూర్య హాస్పిటల్ వైద్యులు జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని కోరారు. జానంపేట చుట్టుపక్కల గ్రామాల పరిధిలో గల ప్రజలు తాము నిర్వహించే ఉచిత వైద్య శిభిరం లో పాల్గొని వారి అనారోగ్య సమస్యల పరిస్కారం కోసం తాము అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్య హాస్పిటల్ నిర్వాహకులు జయచంద్రారెడ్డి కోరారు.

# మాదిగ అమరవీరులకు జోహార్లు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 ః**



మణుగూరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ సాధించిన అమరులకే అంకితమని, వారి త్యాగాలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము హుస్సేన్మాదిగ, బోయిళ్ల వెంకటేశ్వర్లు మాదిగ, చిట్యాల రజితమాదిగ, బోయిళ్ల నర్సింహారావు మాదిగ, మందాకృష్ణ మాదిగ, మోదుగ వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ప్రజలకు మంచినీరు సరఫరాచేయాలి

**- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 ః**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పలుగ్రామాల్లో మంచినీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, మున్సిపల్ అధికారులు వెంటనే మంచినీటిసరఫరా చేయాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీలోని పలు గ్రామాలను సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. అన్నివార్డుల్లో మంచినీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు అనేక అవస్థలుపడుతున్నారని, సుమారు పదిరోజుల నుంచి మంచినీటిసరఫరా లేదన్నారు. ఇప్పటికే మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడంలేదన్నారు. వేసవిప్రారంభం కాకముందే మున్సిపాలిటీలో తీవ్రమంచినీటి సమస్య ఎదురవుతుందని రానున్నరోజుల్లో పరిస్థితి మరింతదారుణంగా తయారవుతుందన్నారు. మంచినీటిని ట్యాంకర్ల ద్వారా గ్రామాలకు సరఫరాచేయాలని, సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జీవీ, భిక్షం, రమేష్, ప్రసాద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సభ



**పినపాక ప్రభాత వార్త, మార్చి 1 :**

విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జానంపేట జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు ముళ్లపూడి ప్రకాశం పదవ తరగతి విద్యార్థులకు అవసరం అయ్యే పరీక్ష సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు 2500 విలువచేసే పరీక్ష సామాన్లు కలిగిన కిట్లను అయన అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సీఆర్పీలు ముఖేష్, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి గైనాకాలజిస్ట్గా అజంత

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 ః**



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి గైనాకాలజిస్ట్గా అజంత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రిలో గైనాకాలజిస్ట్ లేకపోవడంతో అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా గైనకాలజిస్టును నియమించినట్లు ఆమె బాధ్యతలు చేపట్టినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ తెలిపారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

**- డ్రైనేజీలను దాటి దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు**

**- సీఐ తాటిపాముల సురేష్**

టేకులపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:



టేకులపల్లి మండల కేంద్రంలోని బోడ్డు ఎక్స్ రోడ్ నందు డ్రైనేజీలు దాటించి దుకాణాలు నిర్వహిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ ట్రాఫిక్ అంటరాని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు తెలిపారు. కోయగూడెం ఓసీ నుంచి భారీ వాహనాలు తిరిగే ప్రదేశం, జనాభా అధికంగా సంచరించే ప్రదేశం, దుకాణాల ఎదురు వాహనాలు నిలవడానికి స్థలం లేకపోవడం వల్ల వాహనాల రోడ్లపై పెట్టడం వల్ల పలుమార్లు దుకాణదారులకు పోలీసులు ట్రాఫిక్ అంతరాయం కలిగిన వద్దని తెలిపారు. అయినా దుకాణదారులలో ఎటువంటి మార్పు రాకపోగా యధావిధిగా దుకాణాల నిర్వహిస్తుండడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని రంగంలోకి టేకులపల్లి సిఐ దిగి ఎట్టి పరిస్థితుల్లోనూ దుకాణాలను డ్రైనేజ్ కి అవతల నిర్వహించాలని దుకాణ యజమానియాలకు తెలిపారు . ఎవరైనా డ్రైనేజ్ కి ఇవతలగా దుకాణాలు నిర్వహిస్తే అట్టి దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

## ఘనంగా వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లందు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ లను అందజేశారు. అనంతరం స్థానిక 14వ నెంబర్ బస్తీలో గల అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పలకలు, బలపాలు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ మహిళా ఉపాధ్యక్షులు కటకం అలేఖ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడీ టీచర్ అక్కిరాజు శారద, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 51 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా

ఇల్లందు, అర్బన్, ప్రభాత వార్త :



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు ఫిబ్రవరి నెలకు నిర్దేశించిన 5.12 లక్షల టన్నులకు గాను 2.61 లక్షల టన్నులతో 51 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జియం వీసం. కృష్ణయ్య తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 1.30 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం, 0.48 లక్షల టన్నుల బొగ్గు రోడ్డు మార్గం, ఆర్సి హెచ్పి ద్వారా 0.87 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్టు పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 34 రేకుల బొగ్గు రవాణా చేసినట్టు తెలిపారు. ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 35.85 లక్షల టన్నులకు గాను 39.42 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తితో 110 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రక్షణ, క్వాలిటీతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులను జియం ప్రత్యేకంగా అభినందించారు.

## మార్చురీ ఫ్రీజర్ బాక్స్ వితరణ

టేకులపల్లి , ప్రభాతవార్త:

బోడు గ్రామానికి చెందిన సల్లూరి నర్సయ్య లక్ష్మమ్మ దంపతులు, సల్లూరి కేశవులు జ్ఞాపకార్థానికై బోడు చుట్టుపక్కల ప్రాంతంలో ఎవరైనా మరణించిన యెడల వారిని మార్చురీ ఫ్రీజర్ బాక్స్ లో ఉంచే విధముగా ముందు చుపుగా ఆలోచించి మార్చురీ ఫ్రీజర్ బాక్సును వితరణ చేశారు. ఇట్టి మార్చురీ ఫ్రీజర్ బాక్స్ను వితరణ ఇచ్చిన వారి కుటుంబానికి బోడు, కొప్పురాయి, ఆర్సిపేట, సంపత్ నగర్, లచ్చగూడెం, గంగారం ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి ఫ్రీజర్ బాక్స్ కావాలనుకున్నవారు . బోడు గ్రామపంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని వారు తెలిపారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, హసన్పర్తిలో ఎక్స్పర్ట్ టాక్ ఆన్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం!

*ప్రభాతవార్త, హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్1:*

ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిపుణులతో చర్చ కార్యక్రమం ఘనంగా జరిగింది. హసన్పర్తి మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణ సమస్య ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య అన్నారు.



ఉపన్యాస ముఖ్య వక్త గా విచ్చేసిన పర్యావరణ పరిరక్షణ వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు, విశ్రాంత జిల్లా అటవీశాఖ అధికారి కాజీపేట పురుషోత్తం ఉపన్యసించారు. ఇందులో భాగంగా ప్రస్తుత పర్యావరణ స్థితి, మనం ఎదుర్కొంటున్న సవాళ్లు, పర్యావరణాన్ని ఎలా సంరక్షించుకోవాలి మరియు భావితరాలకు మనం అందించాల్సిన సహజ వనరుల గురించి వివరించారు. అడవులు నరికివేత, గ్లోబల్ వార్మింగ్, తడి చెత్త పొడి చెత్తను వేరు చేయకపోవడం, చెత్తను కాల్చడం మొదలయినవి ముఖ్య కారణాలుగా తేల్చారు. చివరగా విద్యార్థులందరిచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. జనవిజ్ఞాన వేదిక హనుమకొండ మండల అధ్యక్షులు వకలాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సామాన్య శాస్త్ర ప్రాముఖ్యత, ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాల్సిన ఆవశ్యకత, జన విజ్ఞాన వేదిక ఆవిర్భావం, లక్ష్యాలు, ప్రశ్నించే తత్వం, సత్యాన్వేషణ, మూఢ నమ్మకాల నిర్మూలన ఆవశ్యకత, మంత్ర తంత్రాలను వ్యతిరేకించడం గురించి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక హనుమకొండ కార్యదర్శి శ్రావణ్ కుమార్ గారు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాంబాబు గారు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు 6 నుండి 9 తరగతి వరకు సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## SRSP కాలువలో పూడిక తీయించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 1*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ గారి ఆదేశాల మేరకు ఈరోజు రాయపర్తి మండలం,మైలారం గ్రామంలో వున్న ఎస్సారెస్పీ కాలువ కూరుక పోయి,స్థానిక రైతులు ఇబ్బంది పడుతూ ఉండడంతో,నీటి సమస్యను పరిష్కరించడానికి ఈరోజు పూడిక తీయు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించి న రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు “ఈదులకంటి రవీందర్ రెడ్డి గారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ఎంమ్మెల్యే యశస్విని రేడ్డి గారితోనే సాధ్యం అని,రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పిఠ వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మండల నాయకులు: భూపాల్ రెడ్డి రత్నాకర్ రెడ్డి దూరిశెట్టి రాజు,బుచ్చిరెడ్డి,మైబు రెడ్డి,యాకుబ్ రెడ్డి,గణేష్ మురళి శ్రీశైలం,మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## నూతన ఓసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఇల్లందు, అర్బన్ మార్చి 1, ప్రభాస్ వార్త :



సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా మనుగడ కోసం పూసపల్లి ఓసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏఐటియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు కోరారు. శనివారం ఇల్లందు ఏరియాకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ పి అండ్ పికి ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో నడుస్తున్న జెకె5 ఓసిని నడిపించాలని, నూతన ఓసి పనులను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. జెకె 5 ఓసి మూసివేస్తున్నారని ప్రచారం జరుగుతుండడంతో కార్మికులు కొంత ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. జెకె 5 ఓసిలో పనిచేస్తున్న కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేయకుండా ఇక్కడే కొనసాగించాలని కోరారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వర్లును ఏఐటియుసి ప్రతినిధి బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాజారాం, పి. యుగేందర్, షేక్ ముస్తఫా, దాట్ల వెంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, బట్టు రవి, ఐలయ్య, రావూజి, సురేష్ బాబు, మసూద్ అలీ, వెంగళ రవి, ప్రసాద్ రెడ్డి, రాకేష్, సామ్యూల్, చిక్కా శ్రీనివాస్, జయరాజ్, పూనెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియా లో పర్యటించిన డైరెక్టర్

ఇల్లందు, అర్బన్ మార్చి 1, ప్రభాత వార్త :



సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం ఇల్లందు ఏరియాలోని జెకె5, కోయగూడెం, సిహెచ్పిలలో పర్యటించారు. పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పి.పి) మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఉపరితల గనుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జియం ఎన్విరాన్మెంట్ సైదులు, జియం (ఎస్టేట్) రాధాకృష్ణ, ఎస్ఓటూ జియం రామస్వామి, కెఓసి పిఓ గోవింద రావు, జెకె ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. కృష్ణ మోహన్ రావు, మేనేజర్లు పూర్ణచందర్, సౌరభ్ సుమన్, క్వాలిటీ మేనేజర్ కె. రామదాస్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పదిలో శత శాతమే లక్ష్యం

## - ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక ప్రణాళిక

అశ్వారావుపేట టౌన్, మార్చి 1 ప్రభాతవార్త:

విద్యార్థి దశలో 10వ తరగతి ఉత్తీర్ణత చెందడం కీలకం. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్షల విషయంలో పలు కీలక మార్పులు చేసింది. గ్రేడుల స్థానంలో మార్కులు కొలమానంగా తీసుకువస్తుంది. జవాబు పత్రాల్లో బుక్‌లెట్ విధానాన్ని తీసుకువచ్చింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థికి సరైన అవగాహన ఉంటేనే గాని నెగ్గుకు రావడం కష్టం. అయితే ప్రతీ విద్యార్థి ఉత్తమ మార్కులు సాధించాలని ఆశిస్తాడు. ఈ ఉత్తమ మార్కుల సాధనకు చక్కని మార్గదర్శనం ఉంటనే ఆశించిన ఫలితాలు సాధించగలరు. అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత సారథ్యంలో ప్రత్యేక ప్రణాళికతో ఉత్తమ ఫలితాల సాధనకై కృషిచేస్తున్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక చేపటి ఆశించిన ఫలితాలు రాబట్టడానికి శ్రమిస్తున్నారు.

అక్టోబర్ నుండి ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సెలవు రోజులలో రెండు పూటలా సబ్జెక్టు వారీగా తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థి సామర్థ్యాల ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించి తర్ఫీదునిస్తున్నారు. మొదటి గ్రూపు వారికి మెరుగైన మార్కులు సాధించడానికి లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. మూడవ గ్రూపు వారికి ఉత్తీర్ణత చెందేవిధంగా చదివేలా శిక్షన ఇస్తున్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు ఆరుగురు విద్యార్థులను దత్తత తీసుకొని వారి భాగోగులను పర్యవేక్షిస్తున్నారు. ఉదయమే వేకప్ కాల్‌తో విద్యార్థులను నిద్రలేపుతున్నారు. అర్థంకాని పాఠాలపై తేలికగా అర్థమయ్యేలా డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నారు. పబ్లిక్ పరీక్షల తరహాలో మాదిరి పరీక్షలను



నిర్వహిస్తున్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సాయంత్రం స్టడీఅవర్స్ నిర్వహిస్తూ తరచుగా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రగతినిఇ తెలియజేయడమే కాకుండా ఆహార, ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలకై సూచనలు ఇస్తున్నారు. జంక్‌ఫుడ్‌కి దూరంగా ఉంచమనిఇ సలహాలిస్తున్నారు.

## - నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం:హెచ్‌ఎం హరిత



ఉపాధ్యాయుల సహకారంతో గత ఏడాది 80శాతం ఫలితాలు సాధించామని ఈ క్రమంలో ఈ విద్యా సంవత్సరంలో అధిక మార్కులు సాధించడంతో పాటు 100శాతం ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామని పాఠశాల హెచ్‌ఎం పి హరిత పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించిన సలహాలను పాటిస్తూ ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు తర్ఫీదునిస్తున్నామని ఇప్పటికే విద్యార్థులను సిద్ధం చేశామని, విద్యార్థులలో సహజంగా ఉండే పరీక్షల భయాన్ని పోగొడుతున్నామని పేర్కొన్నారు.




# నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

అశ్వారావుపేట రూరల్, మార్చి 1 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా ఆదివారం అశ్వారావుపేట మండలంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఉదయం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని అనంతరం పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారని కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పేర్కొన్నారు.

# ప్రతిరోజు మధ్యాహ్నభోజనం అభినందనీయం

## - మణుగూరు లయన్స్‌క్లబ్ చార్టర్‌ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 ః



ప్రతిరోజు మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని మణుగూరు లయన్స్‌క్లబ్ చార్టర్‌ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, కళాశాలప్రిన్సిపాల్ నల్లగట్ల సత్యప్రకాష్ అధ్యక్షతన మధ్యాహ్నభోజనం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరంతరాయంగా 82రోజులపాటు మణుగూరు ప్రభుత్వ జూనియర్‌కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనం ఏర్పాటుచేయడంపట్ల కళాశాలప్రిన్సిపాల్ నల్లగట్ల సత్యప్రకాష్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. లయన్స్‌క్లబ్‌ఆఫ్‌మణుగూరు ఆధ్వర్యంలో నవంబర్ 20నుంచి 82రోజులపాటు విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించామన్నారు. మారుమూల ఏజెన్సీప్రాంతంలోని పలుగ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు మధ్యాహ్నభోజనం కోసం పడుతున్న ఇబ్బందులను చూసి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హంగర్‌రిలీఫ్ ప్రోగ్రాం కింద మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జడ్‌సీ భూక్యాప్రసాద్, సెక్రెటరీ షేక్‌మీరాహుస్సేన్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ గాజుల రమేష్‌కుమార్, కముజు చంద్రమోహన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, క్లబ్‌సభ్యులు చింతపల్లి శ్రీరాములు, అడబాల నాగేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, పి.నర్సింహారెడ్డి, మోహన్‌లాల్, సోమిరెడ్డి, కుర్షిద్, సురేష్, బాబూరావు, కృష్ణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి కి ఎంపికైన ఎనిమిది జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులు

ప్రిన్సిపల్ ప్రొ.బి.చంద్రమోళి

ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్ 1:




పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ నుండి 8 సబ్జెక్టులు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి తెలిపారు. సెలెక్ట్ కాబడిన జిజ్ఞాస ప్రాజెక్టులు మార్చి 4, 5 మరియు 6 తేదీలలో హైదరాబాదులో ప్రజెంటేషన్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల నుండి మొత్తం పదిహేను సబ్జెక్ట్ లు పోటీకి పంపించగా అందులో కామర్స్,కెమిస్ట్రీ,కంప్యూటర్ సైన్స్,పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, హిస్టరీ, జువాలజీ,తెలుగు సబ్జెక్టులు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈసందర్భంగా జిజ్ఞాస పర్యవేక్షక అధ్యాపకులు డా. పి. రాజిరెడ్డి (కామర్స్), డా. ఎం.అరుణ ( కెమిస్ట్రీ),డా. పి.ప్రతిభ(కంపూటర్ సైన్స్),డా.సామ్యూల్ ప్రవీణ్ కుమార్ (పొలిటికల్ సైన్స్),డా.పి.పద్మ (ఎకనామిక్స్),డా. కొలిపాక శ్రీనివాస్ (హిస్టరీ), డా. జి.సుహాసిని (జూవాలజీ),రామా రత్నమాల (తెలుగు) మరియు జిజ్ఞాస పరిశోధక విద్యార్థులను ప్రిన్సిపాల్, బోధన ,బోధనేతర సిబ్బంది అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని , ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా.డి.సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ,జిజ్ఞాస కోఆర్డినేటర్ డా. ఎం.ప్రశాంతి, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చికిత్సపొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 1 ప్రభాతవార్త:

హైదరాబాద్ వైద్యశాలలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న దమ్మపేట మండల వాసులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరామర్శించారు. మండలంలోని గడ్డిపాటి హైమావతి, తాళ్ళ వెంకటస్వామి, జారె నాగేశ్వరరావులు వివిధ అనారోగ్య సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న జారె వారిని పరామర్శించి ప్రస్తుతం వారి ఆరోగ్య వివరాలు పరిశీలించి ధైర్యంగా ఉండాలని సూచించారు. చికిత్సకు వైద్యఖర్చుల కోసం భయపడవద్దని ఎల్‌ఓసి ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందేలా చూస్తానని వారికి ఎమ్మెల్యే జారె భరోసా ఇచ్చారు.



# నర్సరీ కార్మికులకు సెంట్రల్‌జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

## - మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సెంట్రల్‌జీవో ప్రకారం వేతనాలు అమలుచేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్‌వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, లక్ష్మి, రేణుక, ఇందిర, సాయిదుర్గాదేవి, రాజేశ్వరి, ఎస్కే.షాహీన్, కుమారి తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో ప్రతిభ చూపాలి

**జాతీయ రికార్డులు నెలకొల్పుతున్న యువ క్రీడాకారులు**

**పోలంపల్లి లో ప్రారంభమైన వాలీబాల్ పోటీలు**

కారేపల్లి,మార్చి 1 ప్రభాతవార్త





యువత క్రీడల్లో తమ ప్రతిభ చాటాలని నేడు గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ రికార్డులు నెలకొల్పుతున్నారని ఆదివాసి నాయకులు జబ్బ కృష్ణ ఈసం సీతారాములు అన్నారు. సింగరేణిమండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో గల గిరిజన ఆదివాసి కోయ గుంపులో శనివారం పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను ఆదివాసి కుల పెద్దలు జ బ్బకృష్ణ దొర), ఈసం సీతారాములు(పటేల్)లు కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను చెడు మార్గాలకు దూరంగా ఉంచేందుకు ఇటు వంటి క్రీడా పోటీలు రోహదపడుతున్నాయన్నారు. క్రీడల్లో మంచి గుర్తింపు పొందాలంటేమంచి శిక్షణ తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఇలాంటి పోటీలను నిర్వహించినప్పుడే క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ బయటపడుతుందన్నారు. సాధన, పట్టుదల ఉంటే ఏదైనా సాధించడానికి వీలుంటుందన్నారు. అదేవిధంగా పోటీ తత్వంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. గ్రామం లోని యువతను సమాజ సేవతో పాటు మంచి మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్స హిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కల్తీ పృథ్వీరాజ్, జబ్బ శివరాం, మంజు, మూతి కోటేశ్వరరావు, అలెం వెంకటేశ్వర్లు, భద్రమ్మ, సీత, వెంకటలక్ష్మి, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందరయ్య, పీడీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో జరిగిన హోమాలు,ప్రతిష్టా పూజలు..

**పురోహితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో హోమాలు.**

**ప్రతిష్టా కార్యక్రమాలకు హాజరుకానున్న పలువురు ప్రముఖులు**

కారేపల్లి మార్చి1 ప్రభాతవార్త:





మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రజల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా స్వామి వారి విగ్రహ ప్రతిష్టల సందర్భంగా శనివారం మహా మృత్యుంజయ హోమంతో పాటు అష్టలక్ష్మి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ప్రముఖ పురోహితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో మంగళ వాయి ద్యాలతో ఉపనిషత్ పారాయణములు శ్రీ విశ్వకర్మ, పురుష సూక్త, శ్రీ సూక్త, విష్ణుసూక్త హవనములు తో పాటు సాయంత్రం స్వామివార్ల విగ్రహాలను గ్రామోత్స వం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో తుమ్మోజు రామమూర్తి ధనలక్ష్మి, వేములూరి కోటాచారిసుజాత, పోలోజు నరసయ్య చారికమలమ్మ, అబ్బనపురి వెంకటేశ్వర్లు విజయ, తాటికొండ వెంకటాచారి సత్యవతి దంపతులు పీటలపై కూర్చొని హోమాలతో పాటు పలు పూజ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరుకానున్న పలువురు ప్రముఖులు కాలజ్ఞాన ప్రదాత శ్రీ పోతులూరి గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలకు ఆదివారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, మాజీ శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేములవాడ మదన్మోహన్, చోల్లేటి కృష్ణమాచారి తో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొంటారని దేవాలయ కమిటీ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటా చారి తెలిపారు. మార్చి 2న సింగరేణి గ్రామంలో వైభవంగా నిర్వహించే శ్రీ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్టలకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించి తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరారు

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లు డా. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి**

**టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి**

ఖమ్మం, మార్చి 01, ప్రభాత వార్త



:ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను మార్చి నెలాఖరు లోగా స్క్రూటినీ పూర్తి చేసి పరిష్కరించేలా చూడాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎల్.ఆర్.ఎస్. పై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్, సంబంధిత అధికారులు ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్ అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తులు స్క్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. భూ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వ భూములలో, నీటి వనరుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో క్రమబద్ధీకరణకు అనుమతించరాదని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ధృవీకరణ చేయాలని, బృందంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పూర్తి స్థాయిలో స్క్రూటినీ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. భూ క్రమబద్ధీకరణలో ఎక్కడైనా అవతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎల్.ఆర్.ఎస్. స్క్రూటినీ పూర్తి చేసుకుని ఆమోదించిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ప్రభుత్వం అందించే రాయితీ వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అనంతరం మండలాల వారిగా అదనపు కలెక్టర్ సమీక్షించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించి, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సమావేశంలో డిపిఓ ఆశాలత, డిఎల్పిఓ రాంబాబు, ఖమ్మం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, తహసీల్దార్ లు, ఎంపిడిఓ, నీటి పారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# లోక్ అదాలత్ లో కేసులు ఉంటే పరిష్కరించుకోండి

కారేపల్లి ఎస్సై కారేపల్లి మార్చి 1 ప్రభాతవార్త



పలు అంశాలకు సంబంధించి ఏమైనా కేసులు ఉంటే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం శనివారం తెలిపారు. మార్చి 8వ తేదీన ఖమ్మం కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు., మీ మీద మీకు తెలిసిన వాళ్ల మీద మీ బంధువుల మీద ఏమైనా కేసులు ఉన్నట్లైతే వా టిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు అవకా శం ఉంది అని తెలిపారు రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఈ నెల ఈ నుండి మార్చి 8వ తేదీ వరకు పోలీసు స్టేషన్‌కి రావాలన్నారు.

# తల్లిదండ్రులను గౌరవించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తారు

కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:



భారత ప్రభుత్వ టీఏసీ సభ్యులు డా॥ భట్టు నాగేశ్వరరావు, టీఉఎఫ్ రంగారెడ్డి అధ్యక్షులు కొంత యాదిరెడ్డి, ఏఐబిఎస్ఎస్ జాతీయ కోశాధికారి ప్రజా కవి నాయకుడు డా॥ భట్టు వెంకన్న, పండు నాయక్, చందునాయక్, చైర్మన్ రెడ్డి శనివారం పాల్గొన్నారు. అజిలాపురం గ్రామంలో స్వయంభుగా వెలసిన బుగ్గ నర్సింహాస్వామి దేవాలయ ముఖద్వారామును తెలంగాణ రాష్ట్ర అవార్డు గ్రహిత మెగా ధర్మానాయక్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్దంగా ముఖద్వారం నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన టీఏసీ సభ్యులు డా॥ నాగేశ్వరరావు మాట్లాడుతూ... తల్లిదండ్రులను గౌరవిస్తూ ధర్మనాయక్ చేసిన ఈ నిర్మాణం వచ్చే భవిష్యత్ తరాలకు ఆదర్శవంతమవుతుందని పెద్దలు ధర్మనాయక్ లాగానే ఈనాటి యువత ఆయా రంగాలలో సేవలు అందిస్తే సమాజంలో అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదిరెడ్డి ప్రసంగిస్తూ బంజారా బిడ్డగా ధర్మనాయక్ చేసిన సేవలు కొనియాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ అవార్డు గ్రహితగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జాతీయ కోశాధికారి ప్రజాకవి గాయకుడు డా॥ భట్టు వెంకన్న ప్రసంగిస్తూ మెగావత్ గొరియా నాయక్, సాలిబాయ్ పేర్లను భవిష్యత్ తరాలకు అందించిన ధర్మనాయక్ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చందునాయక్, తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, పండునాయక్, హర్యానాయక్, రమేష్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులను ధర్మనాయక్ ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ఐలవేని ప్రశాంత్ (32) అనే యువకుడు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన ఘటన శనివారం ధర్మారం గ్రామ శివారు వద్ద జరిగింది. ప్రశాంత్ శనివారం ఉదయం ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ధర్మారం గ్రామ శివారులో గల కెనాల్ వద్దకు రాగానే ట్రాక్టర్ పెద్ద టైరు పేలిపోవడంతో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న కెనాల్ లోకి దూసుకు వెళ్లి బోర్లపడడంతో ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ప్రశాంత్ కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నట్లు గ్రామస్తులు

## కల్లూరు ఏపిఎం ఆగడాలను అరికట్టండి

**- అవమానంగా మాట్లాడుతున్న ఏపిఎంపై చర్యలు తీసుకోండి**

**- డాక్టర్ మట్టా దయానంద్‌కు మొరపెట్టుకున్న కల్లూరు మండల గ్రామ దీపికలు**

*కల్లూరు, మార్చి 01, ప్రభాతవార్త :*
కల్లూరు మండల ఏపిఎం బీరవెల్లి రాంబాబు మహిళల పట్ల అభ్యంతకరంగా, అసభ్యంగా మాట్లాడుతూ గ్రామదీపికలను కించపరుస్తున్నాడని, మహిళలను అనకూడని మాటలు అంటూ మానసికంగా వేధిస్తున్నాడని, తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఏపిఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కల్లూరు మండల గ్రామ దీపికలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20, 30 సంవత్సరాలుగా గ్రామ దీపికలుగా పనిచేస్తూ ద్వారా లింక్ ఋణాలు ఇప్పించడం, వసూలు చేయడం, శ్రీనిధి ఇప్పించడం, వసూలు చేయడం, పొదుపు ఖాతాలు ఇంకా ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములై మహిళలన్ని



ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పనులు తమ చేసుకుంటుంటే తమని హీనంగా మాట్లాడుతూ అర్ధరాత్రి అయినా మీ భర్తలో పక్కలో ఉన్నా పిలిస్తే రావాలని, టీవీ సీరియల్స్‌లో లాగా ఒక్కొక్కరు ఇద్దరిని ఉంచుకున్నారా ఏంటి.. అంటూ అసభ్యకరంగా మాట్లాడుతున్న ఏపిఎంను తక్షణమే తొలగించాలని మట్టా దయానంద్ ముందు మొరపెట్టుకున్నారు. స్పందించిన దయానంద్ ఎవరూ ఆందోళన చెందవద్దని, మీ సమస్యను పరిష్కరిస్తానని, మీరంతా ధైర్యంగా ఉండాలని, అవసరమైతే సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని, అతనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ కల్లూరు మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, గ్రామ దీపికలు వేము నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## పేదలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

**- బికేఎంయువర్కింగ్ ప్రెసిడెంట్ దండు**

*సత్తుపల్లి మార్చి 1 ప్రభాతవార్త:*



పేద కూలీలందరికీ ఉపాధి హామీ కార్డులు ఇచ్చి అందరికీ పనులు కల్పించాలని ఒక్కొక్క కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించి 700 రూపాయలు కూలి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల కూలీల సమావేశంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కూలీల పొట్ట కొట్టేందుకు మోడీ బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దీనిని కూలీల ఐక్యంగా తిప్పికొట్టాలని దండు ఆదినారాయణ కూలీలకు విజ్ఞప్తి చేశారు. బడ్జెట్లో ప్రతి సంవత్సరం కోత పెడుతూ మట్టి పని చేసుకునే కూలీల పొట్ట కొడుతున్న మోడీ కూలీల ఉసురు తగలక మానదని ఆయన విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూమిలేనిఉపాధి హామీ కూలీలందరకు ఇస్తా మన 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని ఇప్పటికే 20 రోజులు పని చేయాలనే నిబంధనను పెట్టడం వల్ల అనేకమంది కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి హామీ పనికి ఇద్దరం ఆత్మీయ భరోసా కు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంవత్సరానికి ..12,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ప్రసాద్ వెంకటేశ్వర్లు రాంబాబు వీరయ్య సతీష సత్యవతి పద్మ రామలక్ష్మి రాములమ్మ వెంకటేశ్వర్లు సీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్ విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు

*కల్లూరు, మార్చి 01, ప్రభాతవార్త :*
కల్లూరు పట్టణంలో గల విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ 31వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి దంపతులను ఈ సందర్భంగా కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన ఎమ్మెల్యే నాయిని

**వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సీఎంసీఎం కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని,జిల్లా నేతలు**



*మార్చి 1, ప్రభాతవార్త బాలసముద్రం :*
వరంగల్ ప్రజల కోరిక మేరకు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా ప్రజల పక్షాన, ప్రజా ప్రతినిధుల పక్షాన ఎమ్మెల్యే నాయిని ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్యా, శ్రీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు,శ్రీ మురళి నాయక్ మరియు దొమ్మటి సాంబయ్య ఉన్నారు.

## గాదే సత్యం పాడి మోసిన మంత్రి తుమ్మల

**- సత్యంకు సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు**

*సత్తుపల్లి మార్చి 1 ప్రభాతవార్త :*



సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకులు సొసైటీ మాజీ అధ్యక్షులు మాజీ జెడ్పీటిసి శ్రీ సత్యసాయి బాబా ట్రస్టు అధ్యక్షులు గాదే సత్యం శుక్రవారం మృతి చెందారు. శనివారం గాదే సత్యం అంత్యక్రియలు సత్తుపల్లి పట్టణంలోని కాకర్ల పల్లి రోడ్ లోని స్వగృహం నుండి ప్రారంభం కాగా రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్తుపల్లి అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య మచ్చా నాగేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు హాజరై పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలలో సత్యం పాడెను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మోసి దహన సంస్కారాల్లో పాల్గొన్నారు. తుమ్మల నాగేశ్వరావుకు రాజకీయంగా పూర్వం నుంచి రాజకీయ గురువుగా వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్న గాదేసత్యం మృతి తీరనిలోటని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గతాన్ని నెమరు వేసుకుంటూ బాధాతప్త హృదయాలతో కన్నీటి పర్యంతం అయ్యారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ కె మహేష్ మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు పలు రాజకీయ పార్టీ నాయకులు ఉన్నారు.



## గాదె సత్యం అంత్యక్రియల్లో పాల్గొన్న మండల నాయకులు

*కల్లూరు, మార్చి 01, ప్రభాతవార్త :*
సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, శ్రీ సత్యసాయిబాబా సేవా సమితి ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గాదె సత్యనారాయణ (సత్యం) అంత్యక్రియల్లో కల్లూరు మండల నాయకులు పాల్గొన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణంలో జరిగిన సత్యం అంతిమ యాత్రలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌తో పాటు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని సత్యం పార్థీవదేహానికి నివాళులర్పించి మంత్రితో పాటు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.





## రాచమళ్ళ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల

*సత్తుపల్లి మార్చి1 ప్రభాత వార్త :*
సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,విశ్రాంత ఉపాధ్యాయులు సొసైటీ డైరెక్టర్ రాచమళ్ళ కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ శనివారం రాచమళ్ళ స్వగృహానికి వెళ్ళి కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో: కాంగ్రెస్ మండల నేత తుమ్మల వర్గీయులు వినుకొండ కృష్ణ,రాచమళ్ళ రాము,నవీన్,వంకదారు వాసు,దిలీప్,బాలాజీ, వందనపు వెంకటేశ్వరరావు, రాచమళ్ళ నాగేంద్రరావు,సత్యనారాయణ పాల్గొన్నారు.






**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# మార్చి3 రైతుల ధర్నా జయప్రదం చేయండి

## స్థానిక సమస్యలపై పోరాటాలకు కార్యకర్తలు, ప్రజలు సన్నద్ధం కావాలి



**కూసుమంచి, మార్చి 1 (ప్రభాతవార్త) :** మిర్చి రైతులకు మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా విజయవంతం చేయాలని సీపీఎం నాయకుడు బండి రమేష్ పిలుపునిచ్చారు. కూసుమంచి మండలం యడవల్లి పద్మారెడ్డి భవనంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సమావేశం శనివారం రచ్చా నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి పంటకు మద్దతు ధర లభించక రైతులు ఆవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వారి వ్యథను అర్థం చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, నాఫెడ్ మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధరగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధనకై ఈ నెల మూడో తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగు మహాధర్నా కార్యక్రమాన్ని రైతులంతా కదిలి వచ్చిజయప్రదం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను అర్హులైన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా పార్టీలకతీతంగా సక్రమంగా అమలు చేయాలని, లేనియెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే డివిజన్లో ఉన్న కార్యకర్తలు ప్రజలు స్థానిక సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఎర్ర శీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని తుంగలో తొక్కి వేసే చర్యలు చేపడుతుందని దానికి వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలని, కూలీలకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే కాలంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేసి పోరాడుతామన్నారు. అందుకు పాలేరు డివిజన్లోని కార్యకర్తలు, ప్రజా సంఘాలు, ప్రజలందరూ సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు తుంగలో తొక్కుతున్న కేంద్రం



**కూసుమంచి, మార్చి1 (ప్రభాతవార్త) :** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రం యోగానందం ఫంక్షన్ హాల్ నందు సీఐటీయూ కూసుమంచి మండల ఐదవ మహాసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మూదాం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకొన్న కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తూ, దుర్భర జీవితాలు అనుభవవించే విధంగా వ్యవహరిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 26 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడులుగా మార్చివేసి అమలు చేస్తుందని విమర్శించారు. దీంతో కార్మికులు మరింత దుర్భర జీవితం అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఈ నాలుగు కోడులను తిప్పి కొట్టాలని సూచించారు. అవసరమైతే దేశవ్యాప్తంగా సమ్మెకు కూడా సిద్ధం కావాలని కోరారు. 2025 బడ్జెట్ కార్మికులకు నష్టదాయకంగాను, కార్పొరేట్ శక్తులకు లాభదాయకంగా పరిస్థితి గనించాయని పేర్కొన్నారు. వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ప్రతీ కార్మికునికి 5 వేల రూ.పెన్షన్ కేటాయించి, మోటార్ సైకిల్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మికులకు అడ్డా సౌకర్యం కల్పించి, మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. మంచినీటి వసతి కల్పించాలని కోరారు. అనంతరం మండల నూతన కమిటీని వేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా పడిశాల శేషయ్య, భూక్యా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా శానం కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోశం నాగార్జున తో సహా మొత్తం 27 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకొన్నారు. తొలుత మహాసభల సందర్బంగా జిల్లా అధ్యక్షులు దోనాల లక్ష్మయ్య ఎర్రజెండాను ఆవిష్కరించగా పడిశాల శేషయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోజిల్లా నాయకులు మేడికొండ నాగేశ్వర్ రావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, యడవెల్లి రమణారెడ్డి, అంతోటి పుల్లయ్య, పదిర శ్రీను, హుస్సేన్, శానం కృష్ణ, ఉపేంద్ర చారి, రాము, రవి, ఉపేందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

## కనకమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



**కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ఊట్కూరు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొనకంచి శంకర్ మాతృమూర్తి కొనకంచి కనకమ్మ చిత్రపటానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. శనివారం నిర్వహించిన కనకమ్మ దశదినకర్మలో పాల్గొని ఆమెకు నివాళులర్పించారు. కనకమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. శంకర్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, జిల్లా నాయకులు మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, బోడేపూడి వీరప్రతాప్, మండల ఉపాధ్యక్షులు సామమోహన్‌రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి కాత్రాల రాంబాబు, మండల నాయకులు అజ్మీర రాజునాయక్, కన్నమాల రాంబాబు, జల్లి రాములు, భూక్యా హేమ్లనాయక్, ముత్తిబోయిన రామ్మూర్తి, నల్లమోతు సుధాకర్, మంచాల వెంకన్న, పాల్గొన్నారు.

## మృతులకు నివాళులు అర్పించిన మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గుగులోత్ సక్కుభాయి భర్త టాకిర్యా మరణించడంతో వారి భౌతికఖాయాన్ని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శనివవారం సందర్శించి నివాళ్లు అర్పించారు. టాకిర్యా మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్త వెంకటేశ్వరరావు తండ్రి గుత్తా అనంతరామయ్య, కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన కొనకంచి శంకర్ మాతృమూర్తి కొనకంచి కనకమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చూకురాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫత్తే మహమ్మద్, గుత్తా వెంకటేశ్వరరావు, కొనకంచి శంకర్, శ్రావణ్, రామచంద్రు, బానోత్ నర్సింహానాయక్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, బండి లక్ష్మీనర్సు, బండి ఉపేందర్, మొగిలి శ్రీను, వ రామూర్తి, తాటిపల్లి నర్సింహారావు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తుమ్మలపల్లి ప్రభాకర్, అజ్మీర రాందాస్, అజ్మీర అర్జున్, వడియాల కృష్ణారెడ్డి, కొర్ర రాములు, భూక్యా సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవం వేడుకలు



**నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** గౌడ కులస్తుల ఆర్యాధ్యదైవం శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి, ఎల్లమ్మతల్లి, మైసమ్మతల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. గౌడ కులస్తులైన మహిళలు, పురుషులు సాంప్రదాయ దుస్తులు ధరించి జలబిందెలను నెత్తిన పెట్టుకుని డప్పు వాయిద్యాలతో గ్రామ వీధులలో తిరుగుతూ శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా చేరుకుని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆతర్వాత స్వామి వారికి బోనాలు సమర్పించుకున్నారు. అనంతరం స్వామి వారి కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలి



**నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని ఎవ్వర్ గ్రీన్ పాఠశాల నందు మండల విద్యాశాఖ, పిఎమ్మార్ ట్రస్టు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్, కేరీర్ గైడెన్స్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు వెళ్ళాలంటే విద్య చాలా అవసరమని ఆయన చెప్పారు. ఒక వ్యక్తి విజయం సాధిస్తే వందల మంది అభినందిస్తారని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు అవకాశాలను తమకు తాము సృష్టించుకోవాలని ఆయన చెప్పారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని ఆయన చెప్పారు. పిఎమ్మార్ ట్రస్టు బాధులు పెందుర్తి రవి మాట్లాడుతూ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమంను వివరించారు. ఈ సందర్బంగా చేతన ఫౌండేషన్ వారు విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందరన్, శ్రీధర్, నాగరత్నం, స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జి.రమేష్, పురుషోత్తం, రాగలత, పిఎమ్మార్ ట్రస్టు సభ్యులు, ఎవ్వర్ గ్రీన్ పాఠశాల ప్రతినిధులు ప్రగతి, బ్రదర్ ప్రసాద్, ఎమ్మార్సీ ఉద్యోగులు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరుల పవిత్ర మాసం ఆరంభం

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

ఖమ్మం కల్చరల్,మార్చి1 ప్రభాతవార్త:

మానవతకు పరిపూర్ణ అర్థాన్ని బోధిస్తూ ,మనిషి ప్రేమమూర్తిగా మనుగడ సాగించాలన్న జీవిత సత్యాన్ని చాటిచెప్పే రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది. ఇస్లాం కాలమాన ప్రకారం రంజాన్ నెలవంక దర్శించిన తర్వాత రోజు నుంచి ఈ పవిత్ర మాసం ప్రారంభమౌతుంది. ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు. ఎక్కువ సమయం దైవారాధనలో ఉంటారు. ఎంతో పవిత్రత కల్గిన రంజాన్ మాసం ఆదివారం నుంచి ప్రారంభం కానున్నది. మానవాళికి ముక్తి మార్గాన్ని చూపించేందుకు దైవం పంపిన పరమ పవిత్రమైన "ఖురాన్" గ్రంథం అవతరించిన మాసమిది. అందుకే ఈ మాసానికి అత్యంత ప్రాధాన్యం ఉంది. ఆత్మ ప్రక్షాళన త్రికరణ శుద్ధితో ఉపవాసం ఉండడమే ఏకైక మార్గమని




బోధించిన దేవుని ఆదేశానుసారం శనివారం సాయంత్రం నెల పొడుపును చూసిన తరువాత ఆదివారం



సూర్యోదయ సమయంలో జరుపుకునే "సవారీ" తో ఉపవాసాలు ప్రారంభమవుతాయి. ఈ ఉపవాస వ్రతాన్నే "రోజా" అంటారు. నియమానుగుణంగా సాగే నమాజులు పవిత్ర రంజాన్ మాసంలో దైవసాన్నిధ్యానికి సోపానాలు. ఈ ఉపవాసాల వలన మానవళి చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం లభిస్తుంది. ఆకలి కోసం అలమటించే అన్నార్తుల బాధలను స్వయంగా అనుభవించడమే ఈ ఉపవాసాల ఉద్దేశం. దీని వల్ల ఉపవాసం ఉన్న వారిలో సాటివారి పట్ల సానుభూతితో పాటు దైవచింతన కూడా కలుగుతుందని భావన. ఈ నెల రోజుల పాటు రాత్రి వేళ "తరావీహ" నమాజును నిర్వహిస్తారు. ప్రతి వంద రూపాలయలకు రెండున్నర రూపాయల చొప్పున పేదలకు "జకాత్" పేరుతో దానం చేస్తారు. "పిత్రా" రూపంలో పేదలకు గోధుమ పిండిని దానం చేస్తారు. జకాత్,పిత్రాల పేరుతో అన్నార్తులకు వితరణ చేయడం పుణ్యానిస్తుంది. మమమ్మద్ ప్రవక్త బోధించిన నియమాలను అనుసరించి ప్రతి రోజు సూర్యోదయంలో జరిపి "సవారీ" నుండి సూర్యాస్తమం వరకు జరిపి "ఇఫ్తార్ వరకు మంచి నీళ్ళను సైతం తీసుకోకుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. అతిధులు, అభ్యాతుల సాంగత్యంలో సవారీలు ఇఫ్తార్లు జరుపుకుంటారు. ఉపవాస వ్రతాలను ఆదరించడం వల్ల మనుషుల్లో వారి వారి దైనందిన జీవితాల్లో తప్పకుండా మార్పులు సంభవిస్తాయి. గతం కంటే వారు ఎంతో పవిత్రంగా, శాంతికాముకులుగా పరివర్తన చెందుతారు. స్త్రీ పురుషులందరు ఉపవాస వ్రతాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించిన భగవంతుడు చిన్న పిల్లలకు ,వృద్ధులకు, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్త్రీలకు, వ్యాధి గ్రస్తులకు కొన్ని మినహాయింపులు ప్రసాదించాడు. వీరందరికి ఉపవాస వ్రతం నుంచి మినహాయింపు ఉంది. "తరావీహ" నమాజులు పాపాలను పాండ్రోల్ క్రతువులు "పటేఖదర్" ఇదే నెలలో వచ్చే పుణ్యదినం. రంజాన్ మాసం ప్రారంభం అయ్యాక 27వ రోజు పటేఖదర్‌ను జరుపుతారు. ఆ రోజు రాత్రంతా మెలుకువతో ఉండి ప్రార్ధనలు జరిపితే వెయ్యి నెలల పాటు ప్రార్ధనలు జరిపినట్లు లెక్క మళ్ళీ నెల రోజులకు నెల పొడుపును చూసేంత వరకు ఇవి కొనసాగుతాయి. ఉపవాసాలు ముగిసిన తర్వాత రోజు రంజాన్ పండగ జరుపుకుంటారు. ఆ రోజు ఈద్గాల, మసీదుల వద్ద సామూహిక నమాజులు నిర్వహిస్తారు. ఉపవాసాలు ఉన్న వారికి ప్రత్యేకంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారు. ఈ విందులో అందరు మతస్థులూ పాల్గొంటారు. కేవలం ఆహారం తీసుకోకపోవడమే ఉపవాస లక్షణం కాదు. ఆహారంతో పాటు వారు చెడు ప్రవర్తనకు ,చెడు చేష్టలకు కూడా దూరంగా ఉంటారు. ఆ లక్ష్యాన్ని ప్రతి సోదరుడూ గుర్తెరిగి దీక్ష వహిస్తాడు. కాబట్టి వారిలో దైవ భీతితో కూడిన నిస్వార్ధపరత్వం పెంపొంది ఆత్మ శుద్ధి చేసుకుని భగవంతుని దీవెనలు పొందుతారు.

## నోరూరించే రంజాన్ వంటకాలు

ఖమ్మం నగరంలో రంజాన్ సందర్భంగా వీధుల్లో సందడి నెలకొంది. రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించిన షాపుల్లో నోరూరించే కనువిందు చేస్తున్నాయి. రంజాన్ మాసంలో అందరికి గుర్తోచ్చే ఆహారం అందున గుర్తుండిపోయేది. హలీమ్ కేవలం



మహమ్మదీయులే కాదు అన్ని మతాల వారు దీనిని ఇష్టపడతారు. కబబా, శవర్మ బిర్యాని, పునఫా, జిలేబి మొదలైన ఆహారాల గురించి కూడా ఈ మాసం ప్రత్యేకత చెప్పుకోవాలి. ఇఫ్తార్ అయిందంటే మసీదుకు వెళ్ళి ఉపవాస దీక్షలను విరమిస్తున్నప్పుడు ఖర్జూరను ముందుగా తిని ఆ తరువాత తాజా పండ్లను, సమోసాలు, రొట్టెలు భుజిస్తారు. నగరంలో రైల్వేస్టేషన్ దగ్గర వెలసిన హలీమ్ హోటల్ సందడి నెలకొంది.

## 'వార్తా' కథనానికి స్పందన...

### - వలస కూలీల వద్దకు వెళ్లిన సీడీపీవో లక్ష్మీప్రసన్న



పాల్వంచ టౌన్, మార్చి 1 - ప్రభాతవార్త:

'వార్త' దినపత్రికలో శనివారం ప్రచురితమైన 'చితికిపోతున్న చిన్నారుల జీవితాలు' అనే కథనానికి పాల్వంచ సీడీపీవో లక్ష్మీప్రసన్న స్పందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ దమ్మపేట సెంటర్ డౌన్‌లో వలస కూలీల పిల్లల చదువు, ఆరోగ్యం విషయంపై వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఆమె స్వయంగా వలస కూలీలు ఉన్న వద్దకు వెళ్లి వలస కూలీలకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆ ప్రాంతంలో ఉన్న అంగన్ వాడి స్కూల్‌కు పంపమని చెప్పారు. తక్షణమే వలస కూలీల పిల్లల విషయంలో స్పందించిన సీడీపీవోను స్థానిక ప్రజలు అభినందించినారు.

## స్పందించిన రెవెన్యూ అధికారులు

పాల్వంచ టౌన్, మార్చి 1 - ప్రభాతవార్త:



పాల్వంచలో అక్రమంగా నిలువ చేసిన ఇసుకపై రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. 'వార్తా' పత్రికలో శనివారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించి అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం, చింతలచెరువు లోతట్టు ప్రాంతంలో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుకను శనివారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేయడంతో పట్టణ ఆర్ ఐ రవికుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ నిలువ ఉంచిన నాలుగు లారీల ఇసుకను స్వాధీనం చేసుకొని ప్రత్యేకంగా ప్రొక్లైన్ల సాయంతో లారీలో నింపి తాసిల్దార్ ఆఫీస్‌కి తరలించారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి...

### - జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు

### - కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు



కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు 73 చీఫ్ సూపరిడెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 రూట్ ఆఫీసర్స్, 73 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, 26 సెంటర్ కస్టోడియన్స్, 73 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు మరుగుదొడ్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని, ఇందుకు మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో ఆశాలను, ఎ ఎన్ లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణకు వెంటనే టెండర్లను నిర్వహించాలి

పాల్వంచ టౌన్, మార్చి 1 - ప్రభాతవార్త:

తునికి ఆకు సేకరణ కొరకు ప్రభుత్వం వెంటనే టెండర్లను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, ఒకవేళ టెండర్లు కాంట్రాక్టర్లు వేయకపోతే ప్రభుత్వం తునికాకు సేకరణ చేపట్టాలని సిపిఐ(ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్యుల సమావేశం కామ్రేడ్ ముసలి సతీష్ అధ్యక్షతన పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్‌లో ఇఫ్టూ కార్యలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో వేసవికాలంలో గిరిజన ప్రజలకు జీవనాధారమైన తునికాకు సేకరణకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం టెండర్లను నిర్వహించి తునికాకు మోడెం కొట్టించాలని(ప్రూనింగ్ పనులు) వారు డిమాండ్ చేశారు. 50 తునికి ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న బోనస్ ను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఉమర్, జిల్లా, డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు, రాంబాబు, రెడ్డి, రాఘవులు, నాగరాజు, సోమ వినోద, సమ్మక్క, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.